WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 02 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 93
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రధాని మోడీతో చిలీ అధ్యక్షుడు భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్1(సాక్ష్యం): చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

మిగతా 2 లో..



## వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

భారీ నష్టాలతో ముగిసిన సూచీలు
1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ

న్యూఢిల్లీ,ఏప్రిల్1(సాక్ష్యం): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో

మిగతా 2 లో..



# అబద్ధాల మీదే బతుకుతున్న రాజకీయ పార్టీలు

## న్యాయపరంగానే తీసుకుంటున్నాం

### ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.

- భూములను గుంజుకుంటున్నారని తప్పుడు ప్రచారం
- వేల కోట్ల భూమిని ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు
- హెచ్‌సీయూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి
- మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్
- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్1(సాక్ష్యం): హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉ ందని స్పష్టం చేశారు.

మిగతా 3 లో..



# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులు పూర్తి
నాటి ఉద్యమ స్ఫూర్తితో పనిచేద్దాం
వైభవంగా రజతోత్సవ సభ
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

## రజతోత్సవ సభపై వరంగల్ నేతలతో చర్చ

గజ్వేల్,ఏప్రిల్1(సాక్ష్యం): కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతులు కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉ ండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో

మిగతా 2 లో..

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

- హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు
- పలు పార్టీల పిలుపు నేపథ్యంలో అధికారుల చర్యలు

హైదరాబాద్, మార్చి31(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సియూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కార్‌పై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌సియూకు వెళ్లేందుకు ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం

మిగతా 3 లో..

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- కాంగ్రెస్ అరాచకానికి ఇది పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం
- పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు
- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలనకు ఇదే నిదర్శనం
- కాంగ్రెస్ పాలనపై అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్1(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం

మిగతా 2 లో..



### నేడు పార్లమెంట్ ముందుకు

# వక్ఫ్ బిల్లు

## సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్

బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
పార్లమెంట్‌కు హాజరుకు ఎన్డీయే ఎంపీలకు ఆదేశం

న్యూఢిల్లీ,ఏప్రిల్1(సాక్ష్యం): దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్డీఏకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్డీఏ ఎంపీలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది.

మిగతా 3 లో..



## విదేశీ యువతిపై అత్యాచారం

దర్యాప్తు చేస్తున్న పోలీసులు
పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

హైదరాబాద్, ఏప్రిల్1(సాక్ష్యం): రాష్ట్రంలో అత్యాచారాలు బాగా పెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కారులో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్లు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు

మిగతా 3 లో..

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు.. అలముకున్న పొగ
- 17మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

అహ్మదాబాద్,ఏప్రిల్1(సాక్ష్యం): గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఈ జిల్లాలోని డీసా నగరంలోని టపాసుల ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉ దయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందగా.. మృతుల సంఖ్య

మిగతా 2 లో..



## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, ఏప్రిల్1(సాక్ష్యం): త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉ మ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో

మిగతా 2 లో..

# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్ఠంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు మైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది. అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని



భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉందదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

మొదటిపేజీ తరువాయి..

బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్టు వివరించారు. ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా 1,500 మంది వలంటీర్లతోపాటు అత్యవసర వైద్యసేవలను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ప్రజలకు అందించడం ద్వారా వరంగల్ జిల్లా కేసీఆర్ రుణం తీర్చుకుంటుందని చెప్పారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొని, గాడితప్పిన రైతన్నల సంక్షేమాన్ని, అభివృద్ధిని గాడిలో పెట్టడానికి వరంగల్ జిల్లా బిడ్డలుగా ముందు వరుసలో ఉంటామని ప్రతినబూనారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను



ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నేతలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత ఆదేశాలతో ఉద్యమ సమయంలో కూడా అనేక భారీ సభలను సమర్థంగా నిర్వహించి విజయవంతం చేశామని చెప్పారు. వరంగల్‌లో సభ నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని ఆనందం వ్యక్తంచేశారు. ఇప్పటికే వరంగల్ సమీపంలోని ఎలతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందులో 154 ఎకరాలు మహాసభ ప్రాంగణం ఉంటుందని చెప్పారు. పారింగ్ కోసం 1,059 ఎకరాలు కేటాయించామని, ఇందులో దాదాపు 50,000 వాహనాలను పారింగ్ చేసుకునే వీలుంటుందని తెలిపారు. కనీవినీ ఎరుగని రీతిలో మహాసభను నిర్వహిస్తామని, రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని చెప్పారు. సభకు తరలివచ్చే శాంతియుత పోరాటంలో అనేక సభలను నిర్వహించుకున్న ఘనత వరంగల్ గడ్డకు ఉన్నదని ఆ జిల్లా నేతలు తెలిపారు. ఉద్యమ సమయంలో నిర్వహించిన విశ్వరూప మహాసభ విజయవంతమైన స్ఫూర్తితో రజతోత్సవ మహాసభను కూడా విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. వరంగల్ గడ్డ ముద్దుబిడ్డలు మహాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ఉద్యమ స్ఫూర్తితో తిరిగి పార్టీ కోసం, ప్రజల కోసం తమ కార్యాచరణను అమలు చేస్తామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులైన కాళేశ్వరం, దేవాదులను పూర్తిచేయడం, సమ్మక బరాజ్ నిర్మాణం, హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను తొలి ద్వితీయ శ్రేణి ఐటి నగరంగా తీర్చిదిద్దడం, కాళోజీ కళాకేంద్రం నిర్మాణం, వరంగల్‌కు పోలీస్ కమిషనరేట్ హోదా కల్పించడం కేసీఆర్ ప్రభుత్వ ఘనతలని వరంగల్ జిల్లా నేతలు వివరించారు. తిరిగి కేసీఆర్ పాలనను తెలంగాణ గెలిపించి, అధినేతకు బహుమతిగా అందజేస్తామని చెప్పారు. తెలంగాణకైనా, వరంగల్ కైనా కేసీఆరే శ్రీరామరక్ష అనే విషయం మరోసారి నిరూపితమైందని వరంగల్ నేతలు పేర్కొన్నారు. పదేండ్ల పాలనలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు. రెండు వేల ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుచేసి, తెలంగాణ నేతన్నలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఊతమిచ్చే దిశగా చర్యలు చేపట్టారని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాలకు పోటీనిచ్చే రీతిలో వరంగల్‌లో 24 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభం కావడం గొప్ప విషయమని చెప్పారు. వరంగల్‌ను స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసినట్టు వివరించారు.

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

**దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు**
**కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్1(సాక్ష్యం): ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

# గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు- సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.



# ప్రధాని మోడీతో చిలీ అధ్యక్షుడు భేటీ

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

మొదటిపేజీ తరువాయి..

సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

# కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

### మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
### ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ,ఏప్రిల్1(సాక్ష్యం): పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు–, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే.



రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

## భారీత్ చీనీ భాయీభాయీ

### జిన్‌పింగ్ ఆశాభావం

బీజింగ్,ఏప్రిల్1(సాక్ష్యం): చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్, చీనీ భాయీభాయీ అన్న నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. భారత్– చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన పరస్పర స్నేహం కోసం చేయిచాచరు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు–డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు–చేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్– చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు– మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

### 2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు

న్యూఢిల్లీ,ఏప్రిల్1(సాక్ష్యం): మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని



తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ–చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు– దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు–న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.



# అబద్ధాల మీదే బతుకుతున్న రాజకీయ పార్టీలు


మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం



కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం.

చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు–ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు–న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



### నేడు పార్లమెంట్ ముందుకు
# వక్ఫ్ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేందప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్ఠంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది.

రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷–మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు.

# హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..



నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ పార్టీ కూడా ఖండించింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరించాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచగచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు.

## విదేశీ యువతిపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు. యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

**నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**

NORTHERN ARC

**రిజిస్టర్డ్ ఆఫీస్:** 10వ అంతస్తు, ఫేజ్-I, IIT-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం విలేజ్, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్**

ఇక్కడ క్రింద ఇవ్వబడిన పట్టికలోని పేరా నంబర్ 1లో పేర్కొన్న మీరు, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మీ స్థిరాస్తిని తనఖా పెట్టడం ద్వారా నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ నుండి రుణాలు పొందారు. మీరందరూ చేసిన డిఫాల్ట్‌ల ఫలితంగా, మీ రుణ ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించడం జరిగింది మరియు SARFAESI చట్టం ప్రకారం నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్‌కు మీరు చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న మొత్తాలు ఈ క్రింది పట్టికలో ప్రత్యేకంగా వివరించబడ్డాయి. చెల్లింపు తేదీ వరకు చెప్పబడిన మొత్తంపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కూడా వర్తిస్తాయని దయచేసి గమనించండి.

**1) దరఖాస్తుదారు / సహ-దరఖాస్తుదారులు / హామీదారులు మరియు తనఖాదారుల పేరు:**
**(ఎ) M/S. అల్ మహబూబ్ కిరాణా & జనరల్ స్టోర్ మరియు మిల్క్ బూత్ (బిజినెస్ పేరు) చిరునామా:** ప్రొ. షేక్ వహీద్ అహ్మద్, 8-3-318/6/3/27, అలీ నగర్, కీర్తి అపార్ట్‌మెంట్ ఎదురుగా, ఎల్లారెడ్డి గూడ, శ్రీనగర్ కాలనీ సర్కిల్ 21, హైదరాబాద్ తెలంగాణ - 500073 **(బి) శ్రీ షేక్ వహీద్ అహ్మద్ (రుణగ్రహీత) (సి) శ్రీమతి షబానా బేగం (సహ-రుణగ్రహీత) చిరునామా:** ఇద్దరి నివాసం ఇం.నం.: 8-3-318/6/3/27, అలీ నగర్, కీర్తి అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, ఎల్లారెడ్డి గూడ, ఖైరతాబాద్, శ్రీ నగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ - 500073
**2) రుణ వివరాలు (చెల్లింపు / ఎన్‌పిఏ & నోటీసు తేదీ / బకాయి మొత్తం):**
(ఎ) లోన్ అకౌంట్ నం. 15005184892కి సంబంధించి INR 22,94,864 (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై నాలుగు మాత్రమే) (బి) మార్చి 04, 2025 నుండి నిరర్థక ఆస్తి, (సి) డిమాండ్ నోటీసు తేదీ మార్చి 28, 2025, బకాయిలు INR 23,85,033.68/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఐదు వేల ముప్పై మూడు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) మార్చి 21, 2025 నాటికి పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి.
**3) స్థిరాస్తుల వివరణ:** తెలంగాణాలోని మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ కింద బాలానగర్ మండలం హస్మత్‌పేట్ గ్రామంలో ఇంటి నం. 9-3-27/5C (పిటిన్ నం. 1140901221) సర్వే నం. ½ లోని 123.00 చదరపు గజాలు లేదా 102.82 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 600 చదరపు అడుగుల (ACC రూఫింగ్), నిర్మాణ వైశాల్యం కలిగిన నివాస భాగం యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది:- **ఉత్తరం:** ఇంటి నం. 9-3-27/5B **దక్షిణం:** ఇంటి నం. 9-3-27/5C **తూర్పు** : పొరుగువారి భూమి, **పడమర**: 15 వెడల్పు రోడ్డు.

పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం మొత్తాన్ని, ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు యాదృచ్ఛిక ఖర్చులతో సహా ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము. లేని పక్షంలో, పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తిపై నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 కింద దిగువ సంతకందారు తగిన చర్యలను తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఈ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం/లీజు ద్వారా లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తిని బదిలీ చేయకుండా నిషేధించబడ్డారు.

సం/-
**అధీకృత అధికారి**
**నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**

**తేదీ** : 28 మార్చి 2025
**ప్రదేశం:** తెలంగాణ

## వరసిద్ధి మహాగణపతి దేవాలయానికి ఆర్థిక సహాయం అందజేసిన పిఎం సాయి ప్రసాద్

అల్వాల్ సర్కిల్ ఏప్రిల్ 01 (సాక్ష్యం న్యూస్):
బీజేవైఎమ్ జాతీయ కోశాధికారి, టీం సాయి స్థాపక సభ్యుడు పి.ఎం. సాయి ప్రసాద్ మచ్చబోలారం 133 డివిజన్, మధురానగర్ కాలనీలోని శ్రీ వరసిద్ధి మహాగణపతి దేవాలయానికి తన వంతు సహాయంగా 50,001 రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పి.ఎం. సాయి ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు



తెలియజేశారు. అలాగే దేవాలయ అభివృద్ధి, నిర్వహణకు అవసరమైన సహాయం అందించేందుకు ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. దేవాలయ కమిటీ సభ్యులు ఈ సహాయాన్ని హర్షిస్తూ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక పరిరక్షణలో ఇలాంటి దానాలు ఎంత ముఖ్యమైనవో వివరించారు. ఈ కార్యక్రమంలో,సుధాకర్ రెడ్డి, పద్మిని, కవిత, శాస్త్రి, రాజేంద్ర, దేవేంద్ర, అజిత్, సాయి, భక్తులు, స్థానిక బీజేపీ కార్యకర్తలు, కమ్యూనిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు. పి.ఎం. సాయి ప్రసాద్ గారి ఈ సహాయ సహకారం ధర్మ పరిరక్షణకు, సనాతన విలువలను కాపాడేందుకు ఆయన చూపుతున్న అంకిత భావానికి నిదర్శనం.

## ప్రజల సహకారం ఉంటే ఏదైనా సాధిస్తాం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మచ్చ బొల్లారం ఏప్రిల్ 01 (సాక్ష్యం న్యూస్)
మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును తొలగించలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు. డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ దందా



నిర్వహించడం కోసం హిందూ స్మశానవాటికను కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా చెత్తలోనే కూర్చొని, ఎమ్మెల్యే ధర్నా చేయడంతో మచ్చబోల్లారం డంపింగ్ యార్డు సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని స్థానికులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటే సమస్య పరిష్కారమవుతుందని, అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎన్నో సమస్యలున్నాయని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన భాధ్యత ప్రజల పై ఉందని, ప్రజలు కూడా ముందుకు రావాలని, తను చేస్తున్న పోరాటంలో ప్రజలు కూడా ముందుకు రావాలని కోరారు.

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

**– ఏప్రిల్ 03న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించను దొడ్డి కొమురయ్య 98వ వర్ధంతి**
**– కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం**

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :



జనగామ, ఏప్రిల్ 01 : దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దామని కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమర వీరుడు డొడ్డి కొమురయ్య 98వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని, మండలాల్లోని, గ్రామంలలోని ప్రజలు సహకరించాలని కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. 20 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి, తెలంగాణ రైతాంగ సాయద పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చిర స్థాయిగా నిలుస్తుందన్నారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య విమానాశ్రయంగా నామకరణం చేయాలని, జనగామ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య స్మారక భవనం కట్టించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద దొడ్డి కొమురయ్య విగ్రహం పెట్టించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

## రాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలి గారికి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన %దీ.=.ా%. నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన దొడ్డి వెంకటేష్ బండారి కనకయ్య బండ రాజు తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి రాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి మండల నాయకులు రంగు శంకర్ గౌడ్ శవాల రాజయ్య మార్కెట్ డైరెక్టర్ కనకయ్య చేర్యాల మండల యూత్ అధ్యక్షులు భూమని బాలరాజు, వెంకటేష్, రాజు, సురేష్ ,కొమరయ్య,శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో భారీ నిరసన
### ప్రజా ఉద్యమాలపై పోలీసు నిర్బంధాన్ని ఆపకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ: సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థినేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మంగళవారం రోజున బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలని అన్నారుహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందని ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు కాలుష్యం కోరల్లో హైదరాబాద్ మహానగరం చిక్కుకోకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే అరుదైన వృక్షాలను కొట్టివేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకుందాం అని అన్నారు మానవ సమాజం మనుగడకు ఉపయోగపడే ప్రకృతి–జీవవైవిద్యాన్ని అర్థం చేసుకోలేని ప్రభుత్వ దమన కాండను ప్రతిఘటించాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంయూనివర్సిటీ భూములను



అమ్మాలనే అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి వెంటనే యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు ఈరోజు జిల్లా వ్యాప్తంగా విద్యార్థి నాయకులను సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు సెంట్రల్ యూనివర్సిటీ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తూ ప్రకటన చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య సింగారపు రమేష్ బొట్ల శేఖర్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ మునిగేల రమేష్ చిట్యాల సోమన్న బిట్ల గణేష్ పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మాచర్ల సారయ్య పార్టీ పట్టణ మండల నాయకులు కల్యాణ లింగం బాల్నే వెంకట మల్లయ్య పాము శ్రీకాంత్ పి కళ్యాణి బి ధర్మ బిక్షం నాయక్ అజ్మీర సురేష్ నాయక్ ఏదునూరి మదర్ నరసింహస్వామి లతాకుమారి తాండ్ర ఆనందం బ్లెస్సింగ్ టన్ పెద్ది సాయి ప్రసన్న భునాద్రి వెంకటాద్రి సుధాకర్ గాడి శివలింగం కచ్చ గళ్ళ వెంకటేష్ మున్నీర్ నామాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే నాయిని

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ర హన్మకొండ 5 వ డివిజన్ రెడ్డి కాలని , 57 వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని



అన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాం గ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ , కాజీపేట తహసిల్దారు భావ్సింగ్ , రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్ , బంక సంపత్ యాదవ్ , అనిత తదితరలు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి కల్యాణ మహొత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఆహ్వానించిన జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలోని శ్రీ



వీరాచల, జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న కల్యాణ మహొత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే మంగళవారం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో ఆశీర్వచనాలు అందజేసి స్వామి వారి కల్యాణ వేడుకకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సామాన్యుల కల

### – కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
పేద మధ్యతరగతి కుటుంబాలకు సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.



మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని 44వ నెంబర్ చౌక ధరల దుకాణంతోపాటు పలు చౌక ధరల దుకాణాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యాన్ని ప్రజలకు అందించినప్పటికీ అవి పూర్తిస్థాయిలో ఉపయోగపడలేదని, మధ్య దళారులే లబ్ధి పొందాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇచ్చిన హామీలో భాగంగా ఉగాది నుండి సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా హామీలను నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. పాలన భారమైనప్పటికీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు. పేద మధ్యతరగతి



కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లువిరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను 100% నెరవేరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్త నిధి ఏర్పాటు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజుగారు మంగళవారం రోజున మాట్లాడుతూ అత్యవసర సమయాలలో జనగామ జిల్లా ఆసుపత్రిలో యాక్సిడెంట్ మరియు మాతృమూర్తి లకు మాతా శిశు హాస్పిటల్ లో అత్యవసరంగా రక్త ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా



రక్తం అవసరం ఉంటే ఇప్పుడు ఆలోచన వస్తుంది రక్తం అవసరం ఉంటుంది మాకు ఆపరేషన్ నిమిత్తం అని ప్రజలు ప్రతి ఒక్కరు 6 నెలలకు ఒకసారి రక్తదానం చేసి రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా భాగస్వాములు కావాలని రక్తదానం వల్ల ప్రాణదాతలు అత్యవసర సమయాలలో యాక్సిడెంట్ మరియు ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉన్నప్పుడు ఎవరు రక్తం ఇవ్వడం లేదు ద్వారా అవసరం ఉన్నప్పుడు రక్తం దొరకడం లేదు కాబట్టి ఆరు నెలలకు ఒకసారి ప్రజలు యువత ఆలోచించి జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలు కూడా సహకరించవలసిందిగా సామాజికవేత్తలు మానవతంగా ఆలోచించి రక్తనిధి ఏర్పాట లక్ష్యంగా జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం చేయవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిస్తున్నాము.

## శ్రీ కోటి జల్వ లింగేశ్వర మఠం శ్రీగురు గంగాధర్ మహాస్వామి ఆశ్రమం సందర్శించిన దేశ్ పాండే

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:



సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి తంగేడి పల్లి గ్రామం లో శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి 30వ జన్మదినోత్సవం సందర్భంగా స్వామి వారి ఆశ్రమంలో ప్రత్యక పూజలు నిర్వహించి స్వామివారిని సన్మానించి వారికి జన్మదిన



సందర్భంగా బిగ్ టీవీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ నీ ప్రారంభించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారితో కలిసి పాలుగోన్నా శ్రాజేశ్వర్ రావు దేశ్ పాండే బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు రాష్ట్ర జిల్లా మండలనాయకులు సదాశివ పెట్ మండల అధ్యక్షులు ఆదిత్య మరియు స్వామివారి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందడం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పెంచడం పై రాష్ట్ర ప్రభుత్వానికికృతజ్ఞత తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి అంబారీష

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచింది.ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్ అప్పటి వరకు ఆన్లైన్ చేసుకోవచ్చని చెప్పడం తో దరఖాస్తు దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. దీంతో పాటుగా రేషన్కార్డు ఉన్నవారికి ఆదాయ ధృవీకరణపత్రం అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచడం పై తెలంగాణ ప్రభుత్వనికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి అంబరీష కృతజ్ఞత తెలిపారు.



## వాస్తవాలకు ప్రతిరూపం టీవీ5

### మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్ : యదార్థ ఘటనలను కండ్లకు కనిపించినట్లు చూపించే ది టీవీ 5 అని మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మరిపెడ




సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో టీవీ5 ఆధ్వర్యంలోనీ హిందూ ధర్మం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన వాటిని వాస్తవ రూపంలో చూపించేది టీవీ 5 అన్నారు. అవినీతి పరుల గుండెలను చీల్చి వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవఅధ్యక్షుడు, టీవీ 5 జర్నలిస్టు గండి విష్ణు గౌడ్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి..!

**అబ్బాయి పాలెం లో మగ్గాలను పరిశీలినలో**

**సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్ చేనేత కార్మికులను ఆదుకోని వారికి ఆర్థిక సాయం అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి



పాలెం గ్రామంలో దుస్స బాబు తయారు చేస్తున్న నేత బట్టలను, చేనేత మగ్గాన్ని ఆయన పరిశీలించారు.
అనంతరం వీరయ్య మాట్లాడుతూ చేతివృత్తులు పడిపోవడంతో చేనేత కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి, సూరతు, భీమండి ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని తెలిపారు. మండలంలోని గుండెపుడి, అబ్బాయిపాలెం, బావోజి గూడెం, తదితర ప్రాంతాలలో ఉన్నారని వివరించారు. కులవృత్తిని కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రభుత్వాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, వయోపరిమితి చెందిన వారికి వృధా పెన్షన్స్ అందించాలన్నారు. మగ్గాలున్న రాజీవ్ యువ వికాస పథకంలో వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, బాణాల రాజన్న,అబ్బాయి పాలెం శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు జిన్నా లచ్చయ్య, నందిపాటి వెంకన్న, తాడూరి వీరింకులు, ఎర్ర వెంకన్న, తదితరులు ఉన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు చెందిన వెల్దే వినయ్ - ప్రసన్న దంపతుల కుమార్ వెల్దే మైత్రి మల్లేశ్వరి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వెల్దే వినయ్ -



ప్రసన్న , సోదరి వెల్దే మహాలక్ష్మి సహకారంతో మల్లికాంబ మనోవికాస కేంద్రం హనుమకొండలో ఉన్న మానసిక వికలాంగుల ప్రతిభావంతులకు 392వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దే వినయ్, ప్రసన్న, వెల్దే మహాలక్ష్మి, వెల్దే మైత్రి మల్లేశ్వరి, నెరెళ్ల రవికుమార్, సామాజిక సేవకుడు టీ.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఉటరి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లను సందర్శించిన సిపి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు.



# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సామాజిక సేవ అభినందనీయం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు నాలుగుల ఆధ్వర్యంలో దత్తత



గ్రామాలైన కలబగూర్, చింతలపల్లి మరియు అంగడిపేట గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో ఐదవ రోజు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఐదవ రోజు శీతాకాల శిబిరాలలో భాగంగా ఉదయం యోగ మెడిటేషన్ ల

తో పాటు వివిధ ఆర్థిక సామాజిక సమస్యలపై గ్రామాలలో ర్యాలీలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. అనంతరం దేశ సామాజిక సేవలో యువత పాత్ర అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు ముఖ్యఅతిథిగా విచ్చేసి యువత లక్ష్యాన్ని నిర్ణయించుకొని, ఆత్మసాక్షిగా కష్టపడితే ఆ లక్ష్యము సాధ్యమవుతుందని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిస్వార్థంగా దత్తత గ్రామాలలో స్వచ్ఛభారత్ మరియు సామాజిక

రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను కార్యక్రమాలను అభినందనీయమని, ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు జాతి నిర్మాణానికి కారణం అవుతున్నాయని ఎందుకంటే యువత ఈ శిబిరాలలో పాల్గొనడం ద్వారా గ్రామ సమస్యలను అవగాహన చేసుకుని వాటిపై సరియైన పరిష్కార మార్గాలను కనుగొనుటకు అవకాశం ఏర్పడుతుందన్నారు. దేశ నిర్మాణము యువత పైన ఆధారపడుతుందని కావున యువత మత్తు పదార్థాలు ధూమపానము మద్యపానాలకు దూరంగా ఉండాలని మత్తుకు బానిసలు కారాదని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు విద్యార్థులలో సామాజిక అవగాహనను పెంపొందించడమే గాక వారి సమగ్ర మూర్తి మత్వ వికాసానికి తోడ్పడుతున్నాయని, ఇది విద్యార్థులలో సేవాభావము మరియు జాతి భావాలను పెంపొందించడానికి అవకాశం ఉందని తెలిపినారు. మన ఆలోచన విధానాన్ని మార్పు చేసి, మనలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి ఉన్నతమైన పౌరులుగా ఎదుగుటకు ఎన్ఎస్ఎస్ తోడ్పడుతుందన్నారు. ప్రతి వ్యక్తి ఓటమిని కూడా జీర్ణించుకోవాలని అప్పుడే మన లక్ష్యానికి మార్గము సులభమవుతుందని తెలిపినారు
అనంతరము చింతలపల్లి లోని మహిళ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని సందర్శించి వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్ఎస్ఎస్

ప్రత్యేక శీతాకాల శిబిరాలు విద్యార్థినులకు శ్రమశక్తిని ఆత్మ నిగ్రహాన్ని సహనము మరియు సహకార భావాలను పెంపొందించుటకు తోడ్పడుతున్నాయి అని తెలిపినారు. ప్రతి వ్యక్తి ఎన్ని కష్టాలైనా వాటిని ఎదుర్కొని ముందుకు సాగితేనే విజయం సాధ్యమవుతుందని ప్రతి వ్యక్తి ఓటమిని మరియు అవమానాలను స్వీకరించే శక్తిని కలిగి ఉ




ండాలని అప్పుడే ఆ వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదుగుతాడని తెలిపినారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా తన కాళ్ళపై తాను నిలబడే శక్తిని ఎన్ఎస్ఎస్ నేర్పుతుందని, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సమగ్ర మూర్తిమత్వము జరుగుతుందని దీని ద్వారా యువత దేశ ఆర్థిక అభివృద్ధిలో దేశ సమగ్రతను కాపాడటంలో ముందు

ఉండడానికి అవకాశం ఉందని తెలిపినారు.
అనంతరము అంగడిపేట్ మరియు కలబగూర్ గ్రామాలలో అజిత్ ప్రేమ్ జి ఫౌండేషన్ వారి సహకారంతో డిజిటల్ ఇండియా యువత పాత్ర అనే అంశముపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ డాక్టర్ వాణి అజిత్ ప్రేమ్ జి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుజాత సభ్యులు మనోహర్ రెడ్డి లావణ్య అఖిల కలబగూర్ నాయకులు అజయ్ సోలాపూర్ కు చెందిన జ్ఞాన ప్రబోధిని స్వచ్ఛంద సంస్థ సెక్రెటరీ అమోల్ గాన్లె ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి

### యూనివర్సిటీ విద్యార్థులు, నాయకుల పై పెట్టిన కేసులను వెంటనే కొట్టివేయాలి.

### ప్రజా పాలనలో కూడా అక్రమ అరెస్టులు తప్పవా

### తొర్రూర్ లో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 01 దంతాలపల్లి ప్రతినిధి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేసి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.
ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పదం లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హెచ్ యుసి యూనివర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం చాలా దుర్మార్గపుకరమని, సోమవారం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం,

మంగళవారం రోజు అర్ధరాత్రి నుంచి సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు గా



అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ

ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్ ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్షులు కళ్యాణ్ ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాట వెనక్కి తీసుకోవాలి

### సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు సాగర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. సాగర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజా స్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధిం పులకు పాల్పడడం మానుకోవాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో



విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలనే అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి వెంటనే యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## దుర్గమ్మ ఆలయానికి గ్రానైట్ అందజేసిన చిలువేరు సమ్మి గౌడ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకుల చిలువేరు సమ్మయ్య గౌడ్ గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు సమ్మయ్య గౌడ్ ను శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగిన లేదనకుండా సహృదయంతో గ్రానైట్ లేదా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్ధమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు

ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి



గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ బద్రు,బానోతు వెంకన్న (జోజర్ ),

గుగులోత్ బద్రు, భూక్య రవి ,బానోత్ మోహన్ , బానోత్ సుక్కు , తేజావత్ పవన్ , బానోత్ రమేష్ , బాధావత్ వెంకన్న భానోత్ తులసి రామ్ , కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా మన్నె సోదరుల వర్గం కల్వకుంట గ్రామంలో నీ దుర్గామాత ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది

సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా మన్నె సామాజిక వర్గాన్ని రిజర్వేషన్లు గ్రూప్ ఏ వర్గంగా పరిగణించడం జరిగింది. దీనికి అనుమతి కృతజ్ఞతలు చెప్పడం





జరుగుతుంది మన్నె వర్గం ఇక మన్నెలుగా ఉంటూ జనాభా తమోషా ప్రకారం రిజర్వేషన్లపై పోరాటం చేయాలని తిరుగుబాటు అయినందుకు తదుపరి సమావేశం ఏప్రిల్ 20 న నిర్వహించుకోవాలని నిర్ణయించబడింది అందరూ బంధువులంతా తప్పక రావాలని మన్నె సమావేశంలో మన్నె పవన్ కుమార్ మన్నె శ్రీనివాస్ మన్నె బాలరాజ్ మన్నె నారాయణ సింగూర్ మన్నె పవన్ పాపారావు రంగయ్య పోచంపల్లి వినోద్ కుమార్ బ్రాహ్మణపల్లి మన్నె బాలరాజ్ నేరేడు గుంట యాదగిరి ఇసోజిపేట్ మన్నె సూరి బాబు చందాపూర్ మన్నె రాజు కామరాబాద్ మండల శివకుమార్ సిద్ధాపూర్ ఉసిరిక పల్లిపోల్గొనడం జరిగింది ఈ యొక్క మన్నె సామాజిక వర్గం ఆత్మీయులకు వందనాలు తెలుపుతూ ఈనెల 20 న జరగబోయే సమావేశానికి మన్నె వారందరూ కలిసికట్టుగా రావాలని కోరుచున్నాము అన్నారు

## దంతాలపల్లిలో డీలర్ గుట్టారెడ్డి రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ అధికారి

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 01 దంతాలపల్లి ప్రతినిధి స్థానిక మండల కేంద్రంలో డీలర్ గుట్టారెడ్డి రేషన్ షాప్ వద్ద తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారము రోజు ప్రభుత్వ అధికారి ఎమ్మార్వో కె.చంద్రరాజశేఖర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారితో పాటు

కార్యక్రమములో ఏ.ఎమ్.సి వైస్ చైర్మన్ తోర్గూర్ %ం% దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్, డైరెక్ట వాసు, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రామ గౌడ్,జిల్లా నాయకులు లింగారెడ్డి, కొమ్మినేని రవీందర్,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది

యాకన్న,తండా రాములు,పొన్నెటి బాలాజీ,ఓలాద్రి రమేష్ రెడ్డి,వెంకటనారాయణ,వెలితాల శంకర్,మోహన్,మండల యూత్ ఉపాధ్యక్షులు బెల్లి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాసరెడ్డి,మహేష్,వీరన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

### రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్ పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు

రాజమండ్రి,ఏప్రిల్1(సాక్ష్యం): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడింది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ మీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ లైట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ మీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ లైట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హోటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బరావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు. నీరసంగా ఉన్నారని కాసేపు రెస్ట్ తీసుకుని వెళ్లాలని సూచించినా కూడా ప్రవీణ్ వినకుండా వెళ్ళిపోయాని నాగార్జున తెలిపారు. సుమారు 35 నిమిషాలపాటు– పాస్టర్ ప్రవీణ్ రామవరప్పాడు రింగు సెంటరులో ఉన్నట్టు గుర్తించారు. మొత్తం సీసీ టీవీ ఫుటేజ్ ను పోలీసులు సేకరించారు.

## కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

### మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని

మచిలీపట్నం,ఏప్రిల్1(సాక్ష్యం): తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లపై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వాపోయారు. అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని.. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లపై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది వేధింపులు కేసు మాత్రమే అని.. అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని.. అరెస్ట్ చేయడమే వారి పనిగా మారిపోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటు–ంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం పట్టుకున్నా కేసు లేదని అన్నారు. సీజ్ ద గోడౌన్ అన్నా ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, వారిపై పెట్టింది కేవలం సిక్స్ఎ కేసు మాత్రమేనని పేర్నినాని స్పష్టం చేశారు.

## వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు

విజయవాడ,ఏప్రిల్1(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు– ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,

## కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

అమరావతి,ఏప్రిల్1(సాక్ష్యం): తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు– కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది.. అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది.. పొదులుకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

# ప్రజలే ముందు..తరవాతే మిగతా పనులు

**అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ**

**తెలంగాణ కంటే ఏపిలో పెన్షన్లు ఎక్కువ**

**గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న**

**పదిలక్షల కోట్ల అప్ప వారసత్వంగా వచ్చిపడింది**

**కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు**

బాపట్ల,ఏప్రిల్1(సాక్ష్యం): ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఅషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.
మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు.




నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు–బాటు– ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డు

### కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి,ఏప్రిల్1(సాక్ష్యం): ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి




నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు– చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు.
గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు– చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు–లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# వైద్యం వ్యాపారంగా మారింది

### దాని పవిత్రతను కొనసాగించాలి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

విజయవాడ,ఏప్రిల్1(సాక్ష్యం): గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ– స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు–వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు.. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు–బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు..



## స్థానిక సంస్థల ప్రతినిధులతోనేడు జగన్ భేటీ

### రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన

అమరావతి,ఏప్రిల్1(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించినవారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు–, కో–ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..



## ప్రతి పేదవారింటికి సన్న బియ్యం చేరాలి అదే ప్రభుత్వ సంకల్పం

### కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు యాదవ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, మచ్చ వెంకట నరసయ్య, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, మండల నాయకులు గడ్డం జోగి రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి, కొన్నె సోమయ్య, జూనియర్ రేవంత్ కొమురయ్య, సూత్రపు వెంకన్న, డీలర్ కొన్నె మమత, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను ఆపే వారే లేరా? - జిల్లా యాదగిరి

సాక్ష్యం న్యూస్ /ఏప్రిల్ 1/నల్గొండ జిల్లా ప్రతినిధి

వేములపల్లి మండలం కేంద్రంలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను




నివారించే వారే లేరా ? అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు, మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అనునిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు, ఒక రెండు నెలల్లో ఓ 10 రోడ్డు ప్రమాదాలు జరగడానికి సర్వీసు రోడ్డు లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు, ఈ ప్రమాదాలను నివారించాలంటే సర్వీసు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని లేనియెడల అధికారుల సమక్షంలోనే రోడ్డు నిర్బంధం చేసి సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాతంగి సత్యం మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు సన్న బువ్వ

### మాజీ కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ





కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం 9 వార్డు మాజీ కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధనికు లాగానే సామాన్యులకు కూడా కడుపునిండా అన్నం తినాల ఉద్దేశంతో సన్నబియ్యం అందిస్తున్నట్టు శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపొడి ఉపేందర్ అల్వాల ఉపేందర్ , ముదిరెడ్డి నరేష్ రెడ్డి, గంధసిరి జనార్ధన్, సోమన్న, దూగుంట్ల వెంకన్న , గంధసిరి సోమన్న ,యాకూబ్ జానీ , పాష, కమలాకర్, డీలర్ నరసింహారావు, డీలర్ రాము, డీలర్ వెంకన్న,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పార్థసారథి దారుణ హత్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని భజన తండా శివారు లో టి. పార్థసారథి (42) అనే వ్యక్తిని గొడ్డలి తో నరికి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు. దంతాలపల్లి మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ లో హెల్త్ సూపర్ వైజర్ పనిచేస్తున్న పార్థసారథి స్వస్థలం భద్రాచలం నుంచి దంతాలపల్లి లోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలకు డ్యూటీకి వెళ్తుండగా చోటు చేసుకున్న ఘటన క్లూస్ టీం డాగ్ స్కాడ్ తో విచారణ చేస్తున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.



# పంటలు ఎండిపోయి నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు రమేష్, రాష్ట్ర నాయకులు రామ్మోహన్ రెడ్డి

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 01
దంతాలపల్లి ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యంతోనే సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామం కస్నా తండా లో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపొలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించి రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా



నష్టపోతోందని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం, చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు, కొలుపుల శంకర్, పల్లె కుమార్, రచ్చ కుమార్, భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, నూనె అనిల్, బి.సుధాకర్, కాగు నవీన్, విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్, గంధం రాజు, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, సందీప్, మహేష్, శ్రీకాంత్, నరేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## భవానీ నగర్ లో సన్నబియ్యం పంపిణీ

### మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి

కోదాడ ఏప్రిల్ 1( సాక్ష్యం)

సన్నబియ్యం కార్యక్రమాన్ని భవాని నగర్ 19 వార్డు, 20వ వార్డుకు సంబంధించిన రేషన్ షాపు నందు మంగళవారం ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు 19వ వార్డు మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి 26వ వార్డు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సమీ, ఎండి బాగ్దాద్ ఆర్ ఐ రాజేష్ 19వ వార్డు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమనబోయిన వీరబాబు వార్డు పెద్దలు ముంద్రా రామారావు కలగొట్ల బ్రహ్మారెడ్డి తాళ్ల అశోక్ మారెళ్ళ వెంకటరెడ్డి డివి సార్ ఎస్.కె ఖాదర్ లంకల కుటుంబ రెడ్డి పంతంగి నారాయణ మహిళా నాయకురాలు రోజా రమణి నాయకులు వేనేపల్లి యాదగిరి ఎండి మౌలానా మల్లెం ప్రకాష్ మరియు భవానీ నగరు ప్రజలు లబ్ధిదారులు అందరూ పాల్గొన్నారు.



## దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

### ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి .

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక పిలుపు

హైదరాబాద్,సాక్ష్యం:

ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక





రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పెద్దపల్లి లోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, జిన్నా%శీ% ప్రసాద్, గుమ్మడి కొమురయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్, రామిళ్ల బాపు శ్రీపతి రాజగోపాల్ లు మాట్లాడుతూ ఆదివాసీలకు అన్ని ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష,పౌర,ప్రజాస్వామిక, వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అడవులలోని కొల్లాది సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే చిన్న పసి గుడ్డు మొదలు పండు ముసలి వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో %ఎజూఅఎశ్రీ% మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, అసంఘటిత కార్మిక సంఘం బాపన్న , రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెళ్తురు సదానందం, ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, కొంతం రాజు, రైతు సంఘం నాయకులు ఎరుకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మారిన యూపీఐ, మినిమం బ్యాలెన్స్ రూల్స్ ఇవే..!!

హైదరాబాద్,సాక్ష్యం:

ప్రతి నెల మాదిరిగానే ఈనెల మ్మొదటి తేదీ నుంచి అనేక ఆర్థిక అంశాలకు సంబంధించిన కీలక మార్పులు నేడు అమలులోకి వస్తున్నాయి. అయితే ఇవి ప్రజల ఆర్థిక అంశాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయాన్ని ప్రస్తుతం మనం గమనిద్దాం. ముందుగా యూపీఐ చెల్లింపుదారుల భద్రత, రక్షణ కోసం తీసుకురాబడిన మార్పుల గురించి తెలుసుకుందాం. యూపీఐ వ్యవస్థను పర్యవేక్షించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐ చెల్లింపుల విషయంలో కీలక మార్పులను ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం డీయాక్టివేట్ అయిన మొబైల్ నంబర్లకు లింక్ చేయబడిన యూపీఐ ఐడీలను డీయాక్టివేట్ చేసే రూల్స్ అమలులోకి వస్తున్నాయి. అలాగే యూపీఐ లావాదేవీల కోసం చాలా కాలంగా తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించని వినియోగదారులు, యాక్సెస్ కోల్పోకుండా ఉండటానికి ఏప్రిల్ 1 లోపు తమ బ్యాంకు వివరాలను అప్‌డేట్ చేయాలని సూచించింది.భద్రతను పెంచటంతో పాటు యూపీఐ ఐడీల అక్రమ వినియోగాన్ని నివారించటానికి బ్యాంకుతో పాటు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి థర్డ్-పార్టీ




యూపీఐ ప్రొవైడర్లు వినియోగం లేని నంబర్‌లను దశలవారీగా తొలగించాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆదేశించింది.ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా అనేక బ్యాంకులు తమ కస్టమర్లకు సేవింగ్స్, కరెంట్ ఖాతాల్లో కనీసం నిల్వ చేయాల్సిన బ్యాలెన్స్ పరిమితులను ఏప్రిల్ 1 నుంచి మార్చుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి సంస్థలు మార్పులను చేపడుతున్నాయి. వీటిని పాటించని ఖాతాదారుల నుంచి మిలిమం బ్యాలెన్స్ కలిగిలేనందుకు పెనాల్టీలు వసూలు చేస్తాయి. అలాగే ఏటీఎం లావాదేవీల రుసుములకు సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వు బ్యాంక్ మార్పులు చేపట్టింది. అంటే ఉచిత పరిమితి, ప్రతి లావాదేవీకి గరిష్టంగా అనుమతించదగిన ఛార్జ్ మార్పులు జరిగాయి. దీనికి అనుగుణంగా దేశంలోని బ్యాంకులు నెలకు అనుమతించే ఉచిత ఏటీఎం ఉపసంహరణల సంఖ్యను తగ్గించాయి. ముఖ్యంగా ఇప్పుడు వినియోగదారులు ఇతర బ్యాంకు %ూవీ%లలో ప్రతి నెలా మూడు ఉచిత ఉపసంహరణలను మాత్రమే అనుమతిస్తారు. ఈ లిమిట్ దాటి చేసే ట్రాన్సాక్షన్లకు లావాదేవీకి రూ.20 నుంచి రూ.25 వరకు రుసుముగా ఉండనుంది.

## చేనేత వస్త్రాలు సమర్పణ

సాక్ష్యం (పాపన్నపేటఏప్రిల్ 1):

పద్మశాలి చేనేత కార్మికులు మగ్గం పై నూతన వస్త్రాన్ని(చీర,కండువా) తయారుచేసి గ్రామదేవతలకు సమర్పించారు.మండల పరిధి లోని నార్సింగి గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ పై ఈకార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఆలయాల్లో



దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈకార్యక్రమాన్ని వీక్షించారు.విశ్వవసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు కనుల పండువగా నార్సింగిలో సాగాయి.ఈసందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్,దుర్గేష్,కృష్ణ, నర్సింలు,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపంగు రమేష్ ను సన్మానించిన దళిత సంఘ నాయకులు

కోదాడ ఏప్రిల్ 1 (సాక్ష్యం )

పట్టణంలోని గాంధీనగర్ కమ్యూనిటీ హాలు నందు జాతీయ ప్రతిభా పురస్కారం, బంగారు నంది అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ ను పట్టణ దళిత సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ



నాయకులు గంధం పాండుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్లు కాంపాటి శ్రీను గంధం యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు,కుడుముల లక్ష్మీనారాయణ,కాంపాటి పుల్లయ్య, కర్ల కాంతారావు, చీమ, శ్రీనివాస్,బచ్చలకూర నాగరాజు, గంధం బంగారు బాబు, కుడుముల రాంబాబు, సోమపొంగు శ్రీను,నెమ్మది. సురేష్,గంధం. శ్రీను, గంధం. జానీ,అమరాబోయిన. గోపి, పిడమర్తి. బాబురావు,మస్తాన్, అన్నేపాక. రమేష్, జంగా. శ్రీను, పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమం

### మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ

కోదాడ ఏప్రిల్ 1 (సాక్ష్యం)

భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని 31 వ వార్డులో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఠంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. మాజీ కౌన్సిలర్లు మదార్ ఆళ్ల భాగ్యరాజ్ కాలంగి రామారావు తిపిరిశెట్టి సుశీల రాజు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు సుంకర నాగయ్య రేపూరి సత్యం పాల్గొన్నారు.



# సంతృప్తికి మార్గం

''ఎవరైతే మనఃప్రసన్నతను పొందుతారో... తక్షణం వారి దుఃఖాలన్నీ నశిస్తాయి. ప్రసన్నచిత్తుడైన యోగి బుద్ధి ఇతర విషయాలన్నిటి నుంచి వైదొలగి, పరమాత్మ పట్ల మాత్రమే పూర్తిగా స్థిరపడుతుంది'' అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. మన కోరికలన్నీ తీరిన తరువాత... మనం సంతుష్టి చెంది, సుఖాన్ని పొందుతామనీ, దుఃఖాన్ని దూరం చేసుకుంటామనీ భావిస్తూ ఉంటాం. కానీ మొదట సంతుష్టి చెందాలనీ, ఆ తరువాత మిగిలినవన్నీ వాటంతట అవే అనుసరిస్తాయనీ శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు.ఉదాహరణకు మనకు జ్వరం, శరీర అవయవాల్లో నొప్పులు తదితర లక్షణాలు ఉంటే... మనం ఆరోగ్యంగా లేమని నిర్ధారించుకుంటాం. ఈ లక్షణాల మూలాలకు చికిత్స చేయకుండా వాటిని అణచివెయ్యడం వల్ల ఆరోగ్యం కుదుటపడదు. పోషకాహారం, మంచి నిద్ర, వ్యాయామం లాంటివి మనకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అదే విధంగా అసంతృప్తికి కారణమైన భయం, క్రోధం, ద్వేషం లాంటివి మనలో సంతృప్తి లేకపోవడాన్ని సూచిస్తాయి. వాటిని కృత్రిమంగా అణచివేయడం వల్ల మనకు సంతృప్తి లభించదు. క్రోధాన్ని, ద్వేషాన్ని అణచివేసి, సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రదర్శించడానికి అనేక శీఘ్ర పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతకాలంలో కూడా అవి ఆచరణలో ఉన్నాయి. కానీ ఈ లక్షణాల్ని అణచివేస్తే...

కొంతసేపటి తరువాత మరింత శక్తితో తిరిగి వస్తాయి. ఉదాహరణకు మన బాస్ మీద అణచిపెట్టుకున్న కోపం తరచుగా కింది ఉద్యోగులు లేదా కుటుంబ సభ్యుల మీద వ్యక్తమవుతుంది. ఈ ప్రపంచం తాలూకు ద్వంద్వ స్వభావం గురించి తెలుసుకోవడం, కర్మ ఫలం ఆశించకుండా కర్మను ఆచరించాలనే అవగాహన, త్రిగుణాలే మన కర్మలకు, ఆలోచనలకు భావాలకు అసలైన కర్తలనీ, మనం కేవలం సాక్షులం మాత్రమేననీ గుర్తించడం... ఇదీ సంతృప్తికి మార్గం.మన నిజ స్వరూపమైన అంతరాత్మ ఎల్లప్పుడూ సంతుష్టిగా ఉంటుంది. తాడు, పాము ఉదాహరణలో... తాడులో పాముని చూసినట్టు మనలో వ్యక్తమయ్యే దానితో మనల్ని జత చేసుకొని, అసంతృప్తికి లోనవుతాం. ఈ దుఃఖం నుంచి విముక్తి పొందాడానికి శ్రీకృష్ణుడు మనల్ని 'ఆత్మవాన్', 'ఆత్మారామన్'... అంటే ఆత్మతో తాదాత్మ్యం చెందాలని సూచిస్తున్నాడు. ఇది దుఃఖాల అణచివేత కాదు. వాటిని సాక్షిగా చూస్తూ ఉండే సామర్థ్యాన్ని సంపాదించుకోవడం.







# కుండలినీ శక్తి నిజంగానే ఉందా?

**జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే... వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం'జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే...**

వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం' అంటారని అర్థం. అయితే 'చిత్తం అంటే ఏమిటి?' అనే ప్రశ్నకు పతంజలి యోగసూత్రాల్లో మనకు జవాబు దొరకదు. 'నేను ఎవరిని?', 'ఈ ప్రపంచం ఏమిటి?' అనే రెండు మౌలికమైన ప్రశ్నలు అర్థం కావాలంటే... చైతన్యం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కాబట్టి చిత్తం లేదా చైతన్యం ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్రాలలో అతి ముఖ్యమైన విషయం. మన అనుభవాలన్నిటికీ ఇదే రంగస్థలం. పాయసంలో రుచిని, గులాబీలో పరిమళాన్ని, వేణునాదంలో మాధుర్యాన్ని, ఉదయిస్తున్న సూర్యుడిలో రంగులను జ్ఞానేంద్రియాలు గ్రహిస్తున్నప్పటికీ... అవి అనుభవం అయ్యేది చైతన్యంలోనే. మన సంకల్పాలకు, ఆలోచనలకు, రాగద్వేషాలకు, సుఖదుఖాలకు, వినయం, మదం లాంటి గుణాలకు చైతన్యమే వేదిక. దీని పర్యాయ పదాలైన 'మనసు, బుద్ధి, చిత్తం, హృదయం' లాంటివి మన మాటల్లో తరచు దొర్లుతూ ఉంటాయి.

**అది కేవలం ఒక మిష**

ఆధ్యాత్మిక సాధన అంతా చైతన్యపరమైనదే. మనిషి చైతన్యంలో కుండలినీ అనే అనంతమైన శక్తి ఒకటి ఉంటుంది, దాన్ని సాధన ద్వారా మేల్కొల్పవచ్చునని మన సంప్రదాయం చెబుతోంది. ''కుండలినీ శక్తి నిజంగానే ఉంటుందా?...'' కృష్ణమూర్తితో జరిపిన సంభాషణల్లో పుపుల్ జయకర్ లాటి మేధావులు ఈ ప్రశ్న వేశారు. ''అవును, చైతన్యంలో అనంతమైన, నిత్యనూతనమైన, అక్షయమైన శక్తి ఒకటి ఉంటుంది'' అనేది కృష్ణమూర్తి జవాబు. ''అయితే



మనకు అనంతమైన ఈ చైతన్యంలో ఒక చిన్న భాగం మాత్రమే అందుబాటులో ఉంటుంది. 'నేను' అనే అహంభావం, అది సృష్టించిన 'నేను-నువ్వు' అనే విభజన (అంటే ద్వైతం), ఆ 'నేను' చుట్టూ పేరుకున్న కుహనా మనుగడ... ఇవన్నీ చైతన్యాన్ని ఆవరిస్తాయి. అందువల్ల మనకు మన చైతన్యం సంపూర్ణంగా అందుబాటులో ఉండదు. చైతన్యాన్ని శుభ్రపరిస్తే ఈ శక్తి మేలుకొనే అవకాశం ఉంటుంది. సంప్రదాయం చెప్పే సాధన అందుకు పనికిరాదు'' అంటారు కృష్ణమూర్తి. అబద్ధాలు, అవినీతి, అసూయ లాంటి వాటితో నిండిన జీవితాన్ని గడుపుతూ కుండలినీ శక్తిని మేల్కొల్పాలనే ఉద్దేశం హాస్యాస్పదం, కేవలం ఆధ్యాత్మిక వ్యాపారానికి ఒక మిష. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం ఒక్కటే ఈ శక్తిని మేలుకొలుపగలిగే మార్గం. అంటే దానిలో ఎలాటి ఆలోచనలకు, జ్ఞాపకాలకు... అంటే గతంతో ముడిపడిన అనుభవాలకు, సంకల్పాలకు, మంత్రాలకు, ఉపదేశాలకు, జపాలకు (ఇవన్నీ ఆలోచనల ప్రతిరూపాలే)... చివరకు 'కుండలినీ శక్తిని మేలుకొలపాలి' అనే ఆలోచనకు కూడా తావు లేకుండా చూడాలి.

**నిరంతర ప్రక్రియ**

చైతన్యాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియను 'ధ్యానం' (మెడిటేషన్) అంటారు కృష్ణమూర్తి. ఈ ధ్యానం పక్షమో, మాసమో, ఆరునెలలో చేసే పునశ్చరణ కాదు. ఇది 24 గంటలూ నిర్విరామంగా, అత్యంతమైన అప్రమత్తతతో జరిగే మానసిక ప్రక్రియ. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం వరకే మన ప్రయత్నం పరిమితమై ఉంటుంది. కుండలినీ శక్తి తాలూకు జాగృతి మన చేతిలో ఉండదు. ఇంటిని శుభ్రం చేసి కిటికీలు, తలుపులు తెరిస్తే గాలి లోపలికి వచ్చే అవకాశం ఉంటుంది. గాలిని మనం నిర్బంధించలేం. కుండలినీ శక్తి కూడా అంతే.

# వ్యాసుల తరువాత దాసులే...

**మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... అద్భుతమైన సంగీతం, సరళమైన సాహిత్యం, ఆధ్యాత్మిక జ్ఞానాల అపూర్వ సంగమం. భౌతికమైన సంపదలకన్నా భక్తి తత్పరత, జ్ఞానం గొప్పవని బోధించిన ఆయన జననం... దైవ సంకల్పం.**

భగవంతుడి ఆజ్ఞ మేరకు... నారదుడు తాను రచించిన భక్తి సూత్రాలను ఆచరణలోకి తేవడానికి.... శ్రీనివాసనాయకుడుగా ఈ భూమి మీద అవతరించాడు. ధన సంపాదనే ధ్యేయంగా, లోభిత్వంతో... నవకోటి నారాయణుడిగా కోట్లకు పడగలెత్తిన శ్రీనివాస నాయకుడు.... ఒక చిన్న ఘటనతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలే అసలైన సిరిసంపదలని సమాజానికి తెలియజేసే పురందరదాసుగా మారాడు. జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి... స్వయంగా బ్రాహ్మణ రూపంలో వచ్చినా, ఆయనను సామాన్య యాచకుడిగా భావించి, ఆరు నెలలపాటు వాకిలిలో నిలబెట్టాడు శ్రీనివాసనాయకుడు. ఆ తరువాత తన తప్పును తెలుసుకొని, విరక్త శిఖామణిగా మారాడు. శ్రీవ్యాసరాయల నుంచి సకల శాస్త్రార్థ ఉపదేశాలను పొందాడు, భక్తితో పాడి శ్రీకృష్ణునితో నాట్యం చేయించాడు.

**ఎవరి భాగ్యం గొప్పది?**

కర్ణాటక శాస్త్రీయ సంగీత పితామహుడు అనిపించుకున్న పురందరదాసుకు, విజయనగర సామ్రాజ్యానికి ఎనలేని అనుబంధం. ఆయన కాలంలో శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తిగా పాలన సాగించేవాడు. తన రాజ్యంలో పేరుమోసిన వ్యాపారి ఒకరు... రాత్రికి రాత్రి సర్వస్వాన్ని దానం చేసి, హరిదాసుగా మారాడనీ, ఎన్నో దివ్యమైన తత్త్వాలు ఉపదేశిస్తున్నాడని, మహిమాన్వితుడని రాయలు విన్నాడు. ఆయనను స్వయంగా చూడాలని వ్యాసరాయల మఠానికి వచ్చాడు. వ్యాసరాయలు... పురందర, కనకదాసులతో భజనలో ఉన్నారు. రాయలు దేవాలయ మండపంలో కూర్చున్నాడు. పూజలో, భజనలో లీనమై, భావసమాధిలో మునిగిపోయిన వారు అతని రాకను గమనించలేదు. ఆ తాదాత్మ్యత నుంచి బయటకు వచ్చిన తరువాత... రాయలను కుశల ప్రశ్నలు వేశారు. తన సుకృతం వల్ల యతులను, హరిదాసులను చూసే భాగ్యం కలిగిందని, పురందరదాసు వృత్తాంతం విని వచ్చానని రాయలు తెలిపాడు. తరువాత పురందరదాసును తనతోపాటు ఏకాంతానికి తీసుకువెళ్ళి, ఆయన అనుభవాలన్నీ విన్న రాయలు భక్తితో, ఆనందంతో పరవశుడయ్యాడు. అప్పుడు పురందరదాసు వైరాగ్యాన్ని వినోదంతో మిశ్రమం చేసి... 'నిమ్మ భాగ్య దొడ్డదో, నమ్మ భాగ్య దొడ్డదో?' (మీ భాగ్యం గొప్పదా? మా భాగ్యం గొప్పదా?) అంటూ భగవన్నామ సంకీర్తన చేశాడు.





''రాజ్య సంపదకు చోరులు, శత్రువుల భయం ఉంటుందేమో కానీ... మా రామ నామ సంపదకు ఎలాంటి భయం లేదు. ధాన్యం, బెల్లం, నెయ్యి లాంటి సరుకులు చెడిపోతాయేమోననే చింత ఉండవచ్చు, 'హరినామామృతం' అనే సరుకు విషయంలో ఏ చింతా ఉండదు. మీ భాగ్యం లక్ష్మీదేవి అయితే... మా భాగ్యం నారాయణుడు. మన అందరి బాగ్యం పురందర విఠలుడు'' అని పాడాడు. రాయలు పరమానందం చెంది... పురందరదాసును సత్కరించాడు. రాయలు ఇచ్చిన ఆభరణాలను, వస్త్రాలను, కానుకలను పేదలకు పురందరదాసు దానం ఇచ్చాడు. ఇది తెలుసుకున్న శ్రీకృష్ణదేవదాయలు బాధ పడగా... ''కృష్ణరాయా! వాటిని నేను అలంకరించుకుంటే హరికి ప్రీతిపాత్రం కాదు. అందుకే వాటిని ఆ హరికే సమర్పించాను'' అని వివరించాడు. దీనితో రాయలుకు పురందరదాసు మీద గౌరవం మరింత పెరిగింది.

**అంతటా నెలకొన్న దేవుడొక్కడే...**

'మానవ జన్మ దొడ్డదో' అనే కృతిలో మానవజన్మ విశిష్టతను అందరూ తెలుసుకోవాలనీ, దాన్ని వృథా చేసుకోవద్దనీ పురందరదాసు హెచ్చరిస్తారు. ఆయన కీర్తనలలో వైవిధ్యం ఊహాతీతం. భక్తి, విరక్తి, లాలిపాటలు, దేవతా/ క్షేత్ర వర్ణన, వ్యాపారం, సామాజిక బాధ్యత, విమర్శ... ఇలా అన్ని అంశాల గురించీ ఆయన కీర్తనలు ఉంటాయి. ఒకసారి కొంతమంది ముస్లిం యువకులు ఆయనను ఉరుసుకు ఆహ్వానించి దేవునిమీద పాట పాడమని కోరినప్పుడు... అంతటా నెలకొని ఉన్న దేవుడు ఒకడే అంటూ 'క్లాహుస్సేన్ బాహుస్సేన్ ' అనే కీర్తనలో దశావతార స్తుతి చేసి, అక్కడ ఉన్న ముస్లింల మనసును గెలిచారు. పరమత సహనం ఆవశ్యకతను తెలియజేశారు. పురందరదాసు రచించిన కృతుల గొప్పదనం ఎంతటిదంటే 'వ్యాసుల (వ్యాసభగవానులు) తరువాత దాసులే' అని ఆయన ప్రసిద్ధి చెందారు. వ్యాసరాయలవారు... శ్రీమధ్వాచార్యుల సర్వమూల గ్రంథాలతోపాటు... పురందరదాసు కృతులను వ్యాసపీఠం మీద ఉంచి... రెండిటికీ సమానమైన గౌరవం ఇచ్చేవారు.ఆయన సాహిత్య ఔన్నత్యానికి ఇది నిదర్శనం.

**కర్ణాటక సంగీతానికి పునాది**

సాక్షాత్తూ నారదుడే పురందరదాసు అయినందున ఆయన సంగీత స్థాయి అనుపమానంగా ఉంటుంది. ఆ కాలంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందే విద్యార్థులకు వ్యవస్థీకృతమైన పద్ధతి ఉండేది కాదు. పదిహేనవ మేళకర్త రాగమైన మాయామాళవగౌళ రాగాన్ని... ఆదిరాగంగా చేసుకొని, సంగీత శిక్షణ కోసం దాన్ని సిద్ధపరిచారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా... మలహరి రాగంలో పిళ్ళారి గీతాలు రచించారు. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి భద్రమైన పునాది వేసి, దాని మీద సుస్థిరమైన కట్టడాన్ని పురందరదాసు నిర్మించారు. ప్రతి సంవత్సరం పుష్య మాస అమావాస్యనాడు వచ్చే వారి పుణ్యతిథిని సద్భక్తులందరూ అత్యంత వైభవంగా జరుపుకొని పునీతులవుతారు. దాసశ్రేష్టుడైన పురందరదాసు నామస్మరణతో అభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం.



# రోజుకు అసలు ఎన్ని కోడిగుడ్లను తింటే మంచిది..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు. ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**ప్రోటీన్లు అధికం..**

రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు.

**కంటి చూపు మెరుగు పడుతుంది..**

కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

**ఎన్ని గుడ్లను తినాలి..?**

ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి.. అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.



# మీకు ఇలా అవుతుందా..?

## అయితే జాగ్రత్త.. అది క్యాన్సర్ కావచ్చు..!

ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. క్యాన్సర్ అనేది చాప కింద నీరులా విస్తరిస్తోంది. మన దేశంలో చాలా మంది గుట్కా, కైనీ నమలడం, పొగ తాగడం వల్ల నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు. అలాగే గొంతు క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ కూడా చాలా మందికి వస్తోంది.

అయితే క్యాన్సర్ ప్రారంభంలో ఉంటే పలు లక్షణాలను మన శరీరం తెలియజేస్తుంది. దీంతో అప్రమత్తమై ముందుగానే చికిత్స తీసుకుంటే క్యాన్సర్ నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. అయితే కొందరికి క్యాన్సర్ లక్షణాలు అంత సులభంగా కనిపించవు. కానీ కొందరిలో మాత్రం ఈ లక్షణాలు రోజూ ఉదయం కనిపిస్తుంటాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలించడం ద్వారా క్యాన్సర్ ఉందీ లేనిదీ గుర్తు పట్టవచ్చు. ముఖ్యంగా మీకు కింద చెప్పిన విధంగా పలు లక్షణాలు గనక కనిపిస్తుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాల్సిందే. ఇక ఆ లక్షణాలు ఏమిటంటే..

**ఆకస్మికంగా బరువు తగ్గుతారు..**

క్యాన్సర్ బారిన పడిన వారు ఆకస్మికంగా బరువు తగ్గిపోతారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు శరీర రోగ నిరోధక వ్యవస్థ ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీంతో శరీరంలోని గ్లూకోజ్ తోపాటు కొవ్వు నిల్వలను కూడా ఆ వ్యవస్థ కరిగిస్తుంది. దీంతో ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోతారు. మీరు గనక ఇలా అకస్మాత్తుగా బరువు తగ్గినట్లు మీకు అనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోండి. ఇక క్యాన్సర్ గనక ఉంటే రోజూ ఉదయం నిద్రలేవగానే తీవ్రమైన అలసటగా ఉంటుంది. ఒక్కోసారి ఉదయం నుంచి రోజంతా ఈ అలసట కనిపిస్తుంది. చిన్న పని చేసినా తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. ఏ పని చేయబుద్ధికాదు. ఈ లక్షణాలు క్యాన్సర్‌కు సంకేతాలుగా భావించాలి. వెంటనే అప్రమత్తం అవ్వాల్సి ఉంటుంది.

**నొప్పులు..**

క్యాన్సర్ ఉన్నవారిలో శరీరంలో ఏదో ఒక భాగంలో నొప్పిగా ఉంటుంది. ముఖ్యంగా తలనొప్పి, వెన్ను నొప్పి, కీళ్ల నొప్పులు వంటి నొప్పులు తీవ్రంగా ఉంటున్నాయంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. ఈ లక్షణం ఉన్నా కూడా నిర్లక్ష్యం చేయకూడదు. అలాగే క్యాన్సర్ ఉన్నవారిలో చర్మం రంగులోనూ మార్పులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా చర్మంపై ఉండే కొన్ని రకాల మచ్చలు పెద్దగా అవడం లేదా నొప్పిగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీన్ని కూడా క్యాన్సర్‌గా అనుమానించాల్సిందే. నిర్లక్ష్యం చేస్తే క్యాన్సర్ కణాలు పెద్దగా మారి చికిత్సకు కూడా స్పందించవు. దీంతో ప్రాణాంతకం అవుతుంది.

**ఎంతకూ తగ్గని దగ్గు..**

తరచూ తీవ్రమైన దగ్గు సమస్య వస్తుందంటే లేదా దగ్గినప్పుడు రక్తం పడుతున్నా కూడా దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. ఈ లక్షణం కనిపించినా కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలి. అలాగే క్యాన్సర్ ఉన్నవారు ఏదైనా మింగాలన్నా, తాగాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. గొంతు నొప్పిగా ఉంటుంది. ఏదైనా తిన్నప్పుడు లేదా తాగినప్పుడు గొంతులో అడ్డం పడినట్లు అనిపిస్తుంది. అలాగే కొందరికి తినే లేదా తాగే ఆహారం కూడా రుచిగా ఉండదు. తరచూ రుచి కోల్పోయినట్లు అవుతుంది. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉదయం కనిపిస్తే వెంటనే అప్రమత్తం అవ్వాలి. డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాలను కాపాడుకున్న వారు అవుతారు.

# తరచూ ఒళ్లు నొప్పులుగా ఉంటుందా..



మనకు తరచూ పలు అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. వాటిల్లో బాటీ పెయిన్స్ కూడా ఒకటి. ఒళ్లు నొప్పులు అనేవి సహజంగానే మనకు తరచూ వస్తూనే ఉంటాయి. కాస్త ఎక్కువగా పనిచేసినా లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకు ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి రోజూ సరిగ్గా నిద్రిస్తే ఉండవు. ఇందుకు ఎలాంటి పెయిన్ కిల్లర్స్‌ను వాడాల్సిన పనిలేదు. కానీ కొందరికి మాత్రం ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇలా ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఏ పనిచేయలేకపోతుంటారు. బయటకు వెళ్లలేకపోతుంటారు. ఇలా ఒళ్లు నొప్పులు ఎప్పుడూ ఉండడం వెనుక పలు బలమైన కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నిద్రలేమి..**

మనం రోజుకు 6 నుంచి 8 గంటలపాటు నిద్రించాలి. ఈ విషయాన్ని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడే శరీరం శక్తి వనరులను పునరుత్పత్తి చేసుకుంటుంది. నిద్ర మనల్ని రీఫ్రెష్ చేస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీం శక్తి వనరులను భర్తీ చేసుకోకపోవడంతో ఒళ్లు నొప్పులు వస్తాయి. కనుక ఒళ్లు నొప్పులకు దీన్ని ప్రధాన కారణంగా చెప్పవచ్చు. శరరీంలో నీరు తగ్గిపోవడం వల్ల నొప్పులకు దారి తీస్తుంది. శరీరానికి అవసరం అయిన నీటిని తాగకపోవడం, దానికి తోడు శరీరం లోంచి నీరు బయటకు పోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల అలసట, ఒళ్లంతా నొప్పులు వస్తాయి. ఒళ్లు నొప్పులు వచ్చేందుకు దీన్ని కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.

**కీళ్ల నొప్పులు..**

రక్తంలో ఐరన్ చాలా ముఖ్యమైన మూలకం అని చెప్పవచ్చు. ఇది తక్కువ మొత్తంలో ఉండడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ సరిగ్గా లభించవు. ఫలితంగా అలసటతోపాటు బాడీ పెయిన్స్ కూడా వస్తాయి. ఆర్థరైటిస్ లేదా కీళ్ల వాపుల సమస్యలు ఉన్నవారికి కూడా తరచూ ఒళ్లు నొప్పులు వస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తగ్గించుకుంటే బాడీ పెయిన్స్‌ను తగ్గించుకోవచ్చని అంటున్నారు. చలి, వానా కాలాల్లో జలుబు, ఫ్లూ సమస్యలు సర్వ సాధారణంగా అందరికీ వస్తూనే ఉంటాయి. అయితే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా విపరీతంగా ఒళ్లు నొప్పులు ఉంటాయి. కనుక ఒళ్లు నొప్పులకు వీటిని కూడా కారణాలుగా చెబుతున్నారు.

**ఒత్తిడి..**

ఒత్తిడి మనల్ని శారీరకంగానే కాక మానసికంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి ఎక్కువైతే శరరీం బాగా అలసిపోతుంది. దీంతో శరీరం మరింత బలహీనంగా మారుతుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో మీ శరీరం ఎన్నో రోగాలకు నిలయంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ శరీర నొప్పులుకు కారణం అవుతాయని అంటున్నారు. ఇలా మీకు ఒళ్లు

# మహిళలకు మాత్రమే..

ప్రస్తుత తరుణంలో మహిళలు నిత్యం ఎంతటి ఒత్తిడిని అనుభవిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇంటి పనులు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో వారు సతమతం అవుతున్నారు. ఇంట్లోని అందరి ఆరోగ్యం, బాగోగులను వారు చూస్తారు. కానీ తమ ఆరోగ్యం గురించి తామే పట్టించుకోరు. ఇక పనిచేసే మహిళలు అయితే ఓ వైపు కుటుంబాన్ని, మరోవైపు పని ఒత్తిడిని ఎదుర్కొంటూ అవస్థలు పడుతుంటారు. ఇలా ఒత్తిడి బారిన పడుతున్న మహిళలు చాలా త్వరగా వృద్ధాప్యంలోకి వచ్చేసినట్లు కనిపిస్తారు. 30 లేదా 40 ఏళ్ల వయస్సులోనే వృద్ధులు అయిపోయినట్లు కనిపిస్తారు. అయితే కొన్ని రకాల ఆహారాలను తరచూ తీసుకుంటే ఒత్తిడి తగ్గడంతోపాటు చర్మం యవ్వనంగా కనిపించేలా చేయవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. వయస్సు మీద పడినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. ఇక మహిళలు యవ్వనంగా కనిపించాలంటే తీసుకోవాల్సిన ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలు, పెరుగు..**

మహిళలు రోజూ పాలను తాగుతుండాలి. పాలలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అయితే కొవ్వు శాతం తక్కువగా ఉండే పాలనే తాగాల్సి ఉంటుంది. పాలలో ఎముకలను బలంగా ఉంచే క్యాల్షియం, విటమిన్ డి, విటమిస్ సి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి స్త్రీలకు పోషణను అందిస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అలాగే కొవ్వు తక్కువగా ఉండే పెరుగును కూడా స్త్రీలు తీసుకోవాలి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇలాంటి పెరుగును తింటే రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని పరిశోధకులు చెబుతున్నారు. కడుపులో మంట, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడేవారికి కూడా పెరుగు ఎంతగానో మేలు చేస్తుంది. స్త్రీలకు వచ్చే కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు, అల్సర్లను కూడా పెరుగు తగ్గిస్తుంది. చర్మాన్ని సంరక్షించడంతోపాటు యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.


**టమాటా, సోయా..**

స్త్రీలకు టమాటాలు ఔషధంతో సమానం అనే చెప్పాలి. ఎందుకంటే వీటిల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగిస్తుంది. ఈ విషయాన్ని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. టమాటాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మహిళల్లో వచ్చే గుండె జబ్బుల ప్రమాదాన్ని సైతం తగ్గిస్తాయి. టమాటాలను తరచూ తినడం వల్ల ఎంత వయస్సు వచ్చినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. ఎందుకంటే ఇవి చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. పోషకాలు పుష్కలంగా ఉండే సోయాను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. సోయాలో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి స్త్రీలను అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

**డ్రై ఫ్రూట్స్, బెర్రీలు..**

రోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్‌ను తినడం వల్ల శరీరానికి అవసరమైన ఎన్నో రకాల పోషకాలు లభిస్తాయి. అందుకే వీటిని స్త్రీలు తప్పకుండా తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్ బి12, విటమిన్ ఇ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. రోజూ డ్రై ఫ్రూట్స్‌ను తింటే బలంగా ఉంటారు. బ్లూబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలను రోజూ తింటే స్త్రీలు ఎలాంటి రోగాల బారిన పడే అవకాశమే రాదంటారు నిపుణులు. ఎందుకంటే వీఇలో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్‌గా తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ఎందుకంటే వీటిలో క్యాన్సర్‌తో పోరాడే ఔషధ గుణాలు ఉంటాయి. ఇలా పలు రకాల ఆహారాలను మహిళలు తీసుకోవడం వల్ల అనేక పోషకాలను పొందడంతోపాటు చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచుకోవచ్చు. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.






# ఖగోళంలో ఏం జరుగుతోంది..

## ★వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది?

ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు.

సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు.

### పేరు లేని గ్రహం కోసం

వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ X అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది.తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్ట్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు.

వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు.

### ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించింది

ప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి.

1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు.

2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది.

3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ.

4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట.

### వలయంలో కలవరం

సౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు.ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం.ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా (AU) పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ AU లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 AU ల దూరంలో ఉందని అంటున్నారు. భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది.


రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు.

అతుకుల వెతుకులాట: సాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు.హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది.చిలీలో వేరా రూబిన్ నక్షత్రశాల భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు.ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారు.తక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నది

### గ్రహరాజు సూర్యుడు

వేద వాఙ్మయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.

ముందే కనుగొన్న భారతీయుడు?



నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే – సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం.

### పాపం ప్లూటో

నెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే కైపర్ బెల్టులోని సెడ్నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది!

### రోచ్ లిమిట్

రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దంటే పెద్ద వస్తువు వ్యాసార్ధంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు.

### ఉన్నట్టా లేనట్టా!

ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలకు అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటే కైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు. కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు. వలయాకారంలో ఎన్నో వస్తువులు ప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు.

కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే అంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు.కోజొయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు.

ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం!

### ప్లానెట్ 10 కూడా ఉంటుందా!

ప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ఆ గ్రహమే అంటున్నారు. సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు.

Backyard Worlds పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాల ఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు.

మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా ఎన్నో సాక్ష్యాలూ ఉన్నాయి. మనిషి అల్పసంతోషి. ఓ కొత్త గ్రహం ఉందని తెలిసినప్పుడు దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకున్నా ఓ తెలియని సంతోషానికి గురవుతాడు. అందుకే అందరూ ప్లానెట్ 9 ఉనికి పట్ల ఆశగా ఉన్నారు. ఒకవేళ మనం చెప్పుకొన్న చోట, ఊహించిన పరిమాణంలో ప్లానెట్ 9 లేకున్నా సౌర కుటుంబపు అంచుల లోపల ఏదో ఒక కొత్త గ్రహం దొరికేందుకు మాత్రం చాలా అవకాశాలే ఉన్నాయి. విశ్వానికి ఉన్న ప్రత్యేకతే అది. అందులో రాశికి కొదవ లేదు. రహస్యాలకు అంతం ఉండదు. అంతేకాదు బ్రహ్మాండాన్ని గమనించినప్పుడు, పరిశోధిస్తున్నప్పుడు మనం ఎంత సామాన్యులమో కూడా తెలిసొస్తుంది!

## ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి

ఆటగాళ్లకు హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్  ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళ్లు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్లు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవసరం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయగలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.

## వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..

రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్థకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నీతీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.







## పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఆర్సీబీ

**గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో  ఐపీఎల్ 2025లో జరిగిన 11వ మ్యాచ్‌లో ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఓటమిపాలైంది. ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎడిషన్‌లో రాజస్థాన్ రాయల్స్   తొలి విజయం సాధించింది.**

రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో ఓటమి చెందడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖపట్నంలో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండవ విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తమ తొలి మ్యాచ్‌లో నెగ్గింది. ఆపై వరుస రెండు మ్యాచ్‌లలో సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా రెండో మ్యాచ్ ఓడిపోయింది. ఆదివారం మ్యాచ్‌ల తరువాత చూస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. 4 పాయింట్లు 2.266 రన్‌రేటుతో ఆర్సీబీ టాప్‌లో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గినా 1.32 రన్ రేటుతో రెండో స్థానంలో ఉంది. లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ వరుసగా 3, 4, 5 స్థానాల్లో ఉన్నాయి. టాప్ 5 జట్లలో ఐపీఎల్ నెగ్గిన జట్టు గుజరాత్ మాత్రమే ఉంది. మూడు ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన కోల్‌కతా జట్టు 2 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, ఒకటి ఓడింది. -0.308 రన్ రేటు ఉన్నా 6వ స్థానంలో నిలిచింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, రెండు మ్యాచ్ లలో ఓడిపోయింది. -0.771 రన్ రేటుతో 7వ స్థానంలో నిలిచింది.  ఒక ఐపీఎల్ ట్రోఫీ సాధించిన సన్ రైజర్స్ హైదరాబాద్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గగా, రెండు మ్యాచ్ లలో ఓడింది. -0.871 రన్ రేటుతో 8వ స్థానంలో ఉంది. తొలి ఐపీఎల్ విన్నర్ రాజస్థాన్ రాయల్స్ మూడు మ్యాచ్ లాడి ఒకదాంట్లో నెగ్గి, రెండింట్లో ఓడిపోయింది. -1.112 రన్ రేటుతో 9వ స్థానానికి పడిపోయింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది.

## రియాన్ పరాగ్ నిర్ణయాలతో సత్ఫలితాలు

మాజీ చాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్ లో బోణీ కొట్టిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ తో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయం సాధించింది. ఇక కీలక సమయాల్లో కెప్టెన్ రియాన్ పరాగ్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా ఆఖరి ఓవర్ ను సందీప్ శర్మకు ఇవ్వడం కూడా సానుకూలంగా మారింది. అప్పటికే ఫైర్ మీదున్న జోఫ్రా ఆర్చర్ ను కాదని సందీప్ కు బంతినిచ్చి ఒక రకంగా గ్యాంబుల్ చేశాడు. అయితే ఆ ఓవర్లో విజయానికి 20 పరుగులు అవసరం కావల్సి ఉండగా, చెన్నై కేవలం 13 పరుగులు మాత్రమే సాధించడంతో పరాజయం పాలైంది. మ్యాచ్ ముగిసిన తర్వాత దీనిపై పరాగ్ స్పందించాడు. జట్టులోని ఆ అనుకూలత వల్లే తాను కీలక సమయాల్లో విభిన్న నిర్ణయాలు తీసుకునేందుకు ఉపకరించిందని పేర్కొన్నాడు.

మాజీ చాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్ లో బోణీ కొట్టిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ తో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయం సాధించింది. ఇక కీలక సమయాల్లో కెప్టెన్ రియాన్ పరాగ్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా ఆఖరి ఓవర్ ను సందీప్ శర్మకు ఇవ్వడం కూడా సానుకూలంగా మారింది. అప్పటికే ఫైర్ మీదున్న జోఫ్రా ఆర్చర్ ను కాదని సందీప్ కు బంతినిచ్చి ఒక రకంగా గ్యాంబుల్ చేశాడు. అయితే ఆ ఓవర్లో విజయానికి 20 పరుగులు అవసరం కావల్సి ఉండగా, చెన్నై కేవలం 13 పరుగులు మాత్రమే సాధించడంతో పరాజయం పాలైంది. మ్యాచ్ ముగిసిన తర్వాత దీనిపై పరాగ్ స్పందించాడు. జట్టులోని ఆ అనుకూలత వల్లే తాను కీలక సమయాల్లో విభిన్న నిర్ణయాలు తీసుకునేందుకు ఉపకరించిందని పేర్కొన్నాడు. ఈ మ్యాచ్ లో తమ జట్టు అద్భుతమైన ఫీల్డింగ్ కూడా విజయంలో కీలకపాత్ర పోషించిందని పరాగ్ తెలిపాడు. మంచి క్యాచ్ లు, ఫీల్డింగ్ వల్ల పైచేయి సాధించామని, గత రెండు మ్యాచ్ ల్లో ఓటమిని మర్చిపోయి, ఈ మ్యాచ్ లో విజయం కోసమే బరిలోకి దిగామని పేర్కొన్నాడు. ఇక తన కెప్టెన్సీలో తొలి విజయం సాధించడం ఆనందం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 182 పరుగులు చేసింది. నితీశ్ రాణా (81) సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్, మతీషా పతిరాణకు రెండేసి వికెట్లు దక్కాయి.ఇక ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన చెన్నై 6 వికెట్లకు 176 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (63)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వనిందు హసరంగా 4 వికెట్లతో చెన్నైని వణికించాడు.  ఇక చెన్నై సూపర్ కింగ్స్  కి వరుసగా రెండో ఓటమి ఎదురైంది.



## మాకు కూడా అవకాశం ఇవ్వాలి

### ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై శార్దూల్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో భారీ స్కోర్లు నమోదవ్వడంపై లఖ్‌నవూ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వంటివి ఐపీఎల్ నుంచి తీసేయాలని బీసీసీఐని విజ్ఞప్తి చేశాడు. ఐపీఎల్‌లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన, సమానమైన అవకాలను కల్పించాలని కోరాడు. బీసీసీఐ ఏకపక్ష పోటీలకు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఐపీఎల్‌లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన అవకాశం ఇవ్వాలి. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు. బౌలర్లందరూ ఇదే కోరుకుంటున్నారు. బౌలర్లలో చాలా మంది ఇదే విషయంపై బహిరంగంగా మాట్లాడకపోవచ్చు. పిచ్ పరిస్థితుల గురించి మీడియా ముందు మాట్లాడటానికి లేదా ఇంటర్వ్యూలు ఇవ్వడానికి వారికి అవకాశం లభించకపోవచ్చు' 'బౌలర్లు అడుగుతోంది ఆటలో సమానత్వం. సమతూకంగా ఉండేటట్లు పిచ్ సిద్ధం చేయడమే. బ్యాటర్లు వచ్చి బౌలర్లను



ఊతికి ఆరేస్తున్నారు. గేమ్ ఏకపక్షంగా ఉండకూడదు. హై స్కోరింగ్ పిచ్‌లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వంటివి ఐపీఎల్ ఎంటర్టైన్ మెంట్ ఫ్యాక్టర్ కావొచ్చు. కానీ వీటిని తొలగించాలి. బౌలర్లకు సమానమైన, న్యాయమైన అవకాశాలు ఇవ్వాలి' అని శార్దూల్ వ్యాఖ్యానించాడు.అలాగే హై స్కోరింగ్ మ్యాచ్‌లు బ్యాటింగ్ అనుకూల పిచ్‌ల ఫలితమని అన్నాడు. 'ఇంపాక్ట్ రూల్ ప్రకారం చాలా మంది బ్యాటర్‌నే ఆడిస్తున్నారు. ముఖ్యంగా ఛేజింగ్ చేస్తున్నప్పుడు అలానే చేస్తున్నారు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడూ అంతే. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఒక వినోద అంశం. దీని వల్ల మ్యాచ్ స్వరూపాలే మారిపోతున్నాయి. ఐపీఎల్‌లో జట్లు 250 స్కోరు చేయడానికి ఇంపాక్ట్ రూల్ ఒక్కటే కారణం కాదు. బ్యాటింగ్ అనుకూల పిచ్‌లు కూడా' అని శార్దూల్ అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 18 మెగా వేలంలో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను మొదట ఏ జట్టూ కొనుగోలు చేయలేదు. అయితే పేసర్ మొహిసిన్ ఖాన్‌కు గాయం కావడం వల్ల లఖ్ నవూ ఈ ఆటగాడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది. అనుకోకుండా ఈసారి వచ్చిన శార్దూల్ అంతే అనూహ్యంగా రాణిస్తున్నాడు. దిల్లీపై తొలి మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టిన అతడు, తర్వాత సన్ రైజర్స్ తో పోరులో ఐపీఎల్ కెరీర్‌లోనే ఉత్తమ ప్రదర్శన (4/34) చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు పడగొట్టాడు.



# నా కెరీర్ లో నేను సగర్వంగా చెప్పుకునే చిత్రం "సారంగపాణి జాతకం"

"సారంగపాణి జాతకం" చిత్ర కథానాయకుడు ప్రియదర్శి

"కోర్ట్" చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ - శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఛాయాగ్రాహకుడు పి.జి.విందా, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన అవసరాల శ్రీనివాస్, సాయి శ్రీనివాస్ వడ్లమాని, అశోక్ కుమార్, ప్రదీప్ రుద్ర, నివితా మనోజ్, సమీర భరద్వాజ పాల్గొన్నారు!

మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేంత చాలా మంచి సినిమా!

చిత్ర ఛాయాగ్రాహకుడు పి.జి.విందా మాట్లాడుతూ... "అష్టాచెమ్మా, అమీతుమీ" తర్వాత ఇంద్రగంటి గారితో నేను చేసిన మూడో సినిమా "సారంగపాణి జాతకం". శ్రీదేవి మూవీస్ లో కూడా నాకిది మూడో చిత్రం. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేంత మంచి సినిమా ఇది. ఈ చిత్రానికి పని చేయడం నాకు గర్వకారణం. దర్శి నుంచి కోరుకునే కామెడీ ఇందులో పుష్కలంగా ఉంటుంది" అన్నారు!

ఇంద్రగంటి సినిమాల్లో భాగం కావడం ఓ భాగ్యంగా భావిస్తా!

ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్ర పోషించిన అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఇంద్రగంటి మోహన్ కృష్ణ గారి సినిమాల్లో భాగం కావడం ఓ అదృష్టంగా భావిస్తాను. ఇందులో జాతకాలు చెప్పే మోడరన్ స్వామిగా ఎంటర్టైన్ చేస్తాను" అన్నారు!

నా పేరు పరపతి పదింతలుపెంచే చిత్రం!

నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "నిర్మాతగా నా సెకండ్ ఇన్నింగ్స్ ఇంద్రగంటి మోహన్ కృష్ణ "జెంటిల్ మ్యాన్"తో స్టార్ట్ అయ్యింది. "సమ్మోహనం"తో విజయపరంపర కొనసాగింది. సమంత "యశోద" కూడా మంచి విజయం సాధించింది. "సారంగ పాణి జాతకం" మా ఇద్దరి కాంబినేషన్ లో వస్తున్న మూడో సినిమా. మోహన్ ఈ కథ చెప్పిన మరుక్షణమే ఓకే చెప్పేశాను. మంచి రిలీజ్ డేట్ కోసం విడుదల వాయిదా వేశాం. ఎందుకంటే సకుటుంబ సమేతంగా చూసి ఆస్వాదించాల్సిన మంచి సినిమా ఇది. నేను భగవంతుడ్ని, జాతకాల్ని నమ్ముతాను. మన నమ్మకమే మనల్ని నడిపిస్తుంది. ఈ చిత్రం వాయిదా పడడం, ఇప్పుడు సమ్మర్ లో... కోర్ట్ బ్లాక్ బస్టర్ తర్వాత విడుదలవు తుండడం భగవదేచ్ఛగా భావిస్తున్నాను. ఈ సినిమా చూశాక... "కృష్ణప్రసాద్ మామూలోడు కాదు" అంటారు. నిర్మాతగా నా 40 ఏళ్ల అనుభవంతో చెబుతున్న మాట ఇది. నిర్మాతగా ఇప్పటికే నాకున్న పేరు, పరపతి పెంచే గొప్ప చిత్రం సారంగ పాణి జాతకం. ఒక గొప్ప సినిమా చేశాననే గర్వంతో చెబుతున్నాను. ఏప్రిల్ 18న మీ ముందుకు తీసుకు వస్తున్నాం. ఫ్యామిలితో పాటు యూత్ ను కూడా ఆకట్టుకునే సినిమా ఇది" అన్నారు!

శివలెంక కృష్ణప్రసాద్ గారు తీసుకున్న సరైన నిర్ణయం సినిమా వాయిదా వేయడం

చిత్ర దర్శకుడు మోహన్ కృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ... "బందిపోటు" తర్వాత కూడా నన్ను నమ్మి కృష్ణప్రసాద్ గారు నాతో "జెంటిల్ మ్యాన్" చేశారు. "అమీతుమీ" తర్వాత చాలా గ్యాప్ తో నేను చేసిన ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ "సారంగపాణి జాతకం". "కోర్ట్" తర్వాత "న్యాయ ప్రియదర్శి" అనిపించుకున్న మా హీరో... ఈ చిత్రంతో మరోసారి "హాస్యప్రియదర్శి" అనిపించుకుంటాడు. ఇందులో అందరూ తెలుగువారే నటించారు. ఎవరి డబ్బింగ్ వాళ్ళు చెప్పుకున్నారు. ఈ చిత్రాన్ని వాయిదా వేయడం శివలెంక గారు తీసుకున్న సరైన నిర్ణయం. ఇందులో కామెడీ మాత్రమే కాదు, కథ కూడా ఉంది. ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు-సాంకేతిక నిపుణులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. ఫ్యామిలీ మొత్తం హాయిగా చూడాల్సిన సినిమా "సారంగపాణి జాతకం". ఏప్రిల్ 18న మీ ముందుకు వస్తోంది" అన్నారు!

నా కొత్త 'రూపా'న్ని చూస్తారు!

చిత్ర కథానాయకి రూపా కొడవాయూర్ మాట్లాడుతూ... "ఇంద్రగంటి గారి దర్శకత్వంలో నటించే అవకాశం రావడం నా అదృష్టం. శివలెంక గారు సినిమాను ప్రేమిస్తూ నిర్మిస్తారు. అందరి ఆర్టిస్టులు డైలాగ్స్ ఆయనకు కంఠోపాఠం. ఈ సినిమాతో నా తెలుగు మరింత మెరుగుపడింది. ఈ చిత్రంలో నా కొత్త రూపాన్ని చూస్తారు. పరీక్షలతో ప్రెజర్ ఫీలయి ఉన్న ఫ్యామిలీస్ అంతా హ్యాపీగా చూడాల్సిన సినిమా" అన్నారు!

పదేళ్ల కల నెరవేర్చిన చిత్రం

చిత్ర కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ... "ఈ చిత్రాన్ని మా నిర్మాత ఎంత నమ్ముతున్నారో... నేను అంతకంటే ఎక్కువగా నమ్ముతున్నాను. ఇంద్రగంటి గారి సినిమాలో నటించాలన్నది నా పదేళ్ల కల. ఓ నటుడిగా ఈ సినిమా నాకు ఎంతో నేర్పింది. సక్సెస్ మీట్ లో మరిన్ని సంగతులు పంచుకుంటాను" అన్నారు!

చాలా గొప్ప అవకాశం!!

ఈ చిత్రంలోనటించే అవకాశం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు అశోక్ కుమార్, సాయి శ్రీనివాస్ వడ్లమాని, సమీర భరద్వాజ, నివితా మనోజ్. ఈనెల 18న విడుదలవుతున్న "సారంగ పాణి" చిత్రాన్ని తప్పక చూడాలని విజ్ఞప్తి చేశారు. శ్రీదేవి మూవీస్ నుంచి ఏప్రిల్ 4న రీ రిలీజ్ అవుతున్న "ఆదిత్య 369"కు ప్రేక్షకులు మరోసారి బ్రహ్మరథం పట్టడం ఖాయమని పేర్కొన్నారు!!

అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు

ప్రియదర్శి బదులిస్తూ...

"నిజానికి నేను "కోర్ట్"కు ముందే కమిట్ అయిన సినిమా "సారంగపాణి". డిసెంబర్ లోనే విడుదల కావాల్సిన సినిమా. నేనున్నాని. నామీద నమ్మకంతో నా సినిమాలకు వచ్చే ఎవరూ డిజప్పాయింట్



అవ్వకూడదని నేను కోరుకుంటాను. ఏ క్యారక్టర్ చేసినా ఎంటర్టైన్ చేయడమే లక్ష్యం.

ఈ సినిమా కోసం స్టొరీ నేరేషన్ సెషన్ లో పార్టీసిపెట్ చేశాక... ఇంద్రగంటి గారిపై గౌరవం మరింత పెరిగింది. ఇకపై నా సినిమాలు అన్నిటికీ స్టొరీ నేరేషన్ సెషన్ సజెస్ట్ చేయాలని అనుకుంటున్నాను!

"కోర్ట్" చూసి మెగాస్టార్ చిరంజీవి గారు మా టీమ్ ని ఇంటికి ప్రత్యేకంగా పిలిపించు కుని ప్రశంసల వర్షం కురిపించారు. పేరుపేరునా ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. "సారంగపాణి" చూశాక... మళ్లీ మెగాస్టార్ నుంచి మా "సారంగపాణి" బృందానికి పిలుపు వస్తుందని కాన్ఫిడెంట్ గా చెప్పగలను"!

ఇంద్రగంటి బదులిస్తూ...
నమ్మకం మంచిదే. మూఢ నమ్మకం మంచిది కాదనే విషయాన్ని వినోదాత్మకంగా చెప్పాం.
మన జీవితం.. మన చేతుల్లోని రేఖలు బట్టి కాదు... మన చేతల్లో రీతులు బట్టి ఉంటుందని చెప్పాం. ఎవరి మనోభావాలు కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. ఈ చిత్రానికి ఓ ఆంగ్ల కథ ప్రేరణ. చంద్రుడ్ని చేరుకునేంత సైన్స్ ఒకవైపు... పాతకాలాన్ని మించిపోయే మూఢ నమ్మకాలు మరోవైపు. ఈ రెంటి మధ్య వైరుధ్యాన్ని ఇందులో చూపించే ప్రయత్నం చేశాం" అన్నారు!

శివలెంక కృష్ణప్రసాద్ బదులిస్తూ...
"ఆదిత్య 369" రీ రిలీజ్ చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా... ఇప్పటికి కుదిరింది.
నా సమకాలిక నిర్మాతలు చాలామంది రిటైరైనా నేను ఇంకా యాక్టివ్ గా ఉండడానికి కారణం... సినిమా అంటే నాకున్న ఫ్యాషన్... పిచ్చి. మ్యాజిక్ తోపాటు లాజిక్ ఉన్న సినిమా "సారంగపాణి జాతకం" అన్నారు!

అవసరాల శ్రీనివాస్ బదులిస్తూ..
నా పాత్రకు వేణు స్వామి కచ్చితంగా ప్రేరణ కాదు. ఇప్పటివరకు నేను చేయని ఒక డిఫరెంట్ పాత్ర. ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు" అన్నారు!!

# 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం.. ఇది ప్రేక్షకుల విజయం

## ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ

'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

– సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం.

– సీక్వెల్ హైప్ తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు.

– సెకండ్ హాఫ్ డల్ అయిందని కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, నిజానికి ప్రేక్షకులు సెకండ్ హాఫ్ నే ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్ గారి ట్రాక్ అందరికీ బాగా నచ్చింది.

– మ్యాడ్ స్క్వేర్ విడుదలకు ముందే.. కథ, లాజిక్స్ ని పక్కన పెట్టి ఈ



సినిమాని చూడమని మేము కోరాము. ప్రేక్షకులు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, కేవలం నవ్వుకోవడానికి ఈ సినిమాని చూస్తున్నారు. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి.

– ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఎలాగైతే మూడు నాలుగు రోజుల్లో బ్రేక్ ఈవెన్ అయిందో.. మ్యాడ్ స్క్వేర్ కూడా నాలుగు రోజుల్లోనే దాదాపు అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అయింది. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.
– రివ్యూ అనేది ఒకరి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. నచ్చితే నచ్చిందని రాస్తారు, లేదంటే నచ్చలేదని రాస్తారు. అందులో తప్పు లేదు. అలా నిజాయితీగా ఇచ్చే రివ్యూలను మేము స్వాగతిస్తాము. కానీ, కొందరు సినిమాని చంపేయాలనే ఉద్దేశంతో.. రివ్యూ రాసి ఊరుకోకుండా, అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది తప్పు. సినిమా బతికితేనే, అందరం బాగుంటాం అనే విషయాన్ని గ్రహించాలి. 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం.. ఇది ప్రేక్షకుల విజయం : ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ


'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

– సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం.

– సీక్వెల్ హైప్ తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు.

– సెకండ్ హాఫ్ డల్ అయిందని కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, నిజానికి ప్రేక్షకులు సెకండ్ హాఫ్ నే ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్ గారి ట్రాక్ అందరికీ బాగా నచ్చింది.

– మ్యాడ్ స్క్వేర్ విడుదలకు ముందే.. కథ, లాజిక్స్ ని పక్కన పెట్టి ఈ సినిమాని చూడమని మేము కోరాము. ప్రేక్షకులు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, కేవలం నవ్వుకోవడానికి ఈ సినిమాని చూస్తున్నారు. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి.

– ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఎలాగైతే మూడు నాలుగు రోజుల్లో బ్రేక్ ఈవెన్ అయిందో.. మ్యాడ్ స్క్వేర్ కూడా నాలుగు రోజుల్లోనే దాదాపు అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అయింది. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.

– రివ్యూ అనేది ఒకరి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. నచ్చితే నచ్చిందని రాస్తారు, లేదంటే నచ్చలేదని రాస్తారు. అందులో తప్పు లేదు. అలా నిజాయితీగా ఇచ్చే రివ్యూలను మేము స్వాగతిస్తాము. కానీ, కొందరు సినిమాని చంపేయాలనే ఉద్దేశంతో.. రివ్యూ రాసి ఊరుకోకుండా, అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది తప్పు. సినిమా బతికితేనే, అందరం బాగుంటాం అనే విషయాన్ని గ్రహించాలి.


# డిఫరెంట్ జానర్స్ లో సాగే ఇంటెన్స్ లవ్ స్టోరీగా "28°C" మూవీ ప్రేక్షకుల్ని ఆకట్టు కుంటుంది - యువ నిర్మాత సాయి అభిషేక్

ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ "28°C" తో ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా "28°C" రూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "28°C" మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్.

– నేను, డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో జాయిన్ అయ్యాడు. నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించు కున్నాం. "28°C" అనే టెంపరేచర్ పాయింట్ తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం.



– మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్రకే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్త ఫేస్ ఉంటే బాగుంటుందని షాలినీని తీసుకున్నాం. వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది.

– 2019లోనే "28°C"మూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్ లో రిలీజ్ చేయడం కుదరలేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్ కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్ తో థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచి చూశాం. కొద్ది రోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్ని నెలల పాటు సాగింది. అలా మా మూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటి గారి ఇనిషేటివ్ తో ఈ నెల 4న మా "28°C" సినిమాను థియేట్రికల్ గా రిలీజ్ చేయబోతున్నాం.

– హీరోగా నవీన్ చంద్ర మాకు బాగా కోపరేట్ చేశాడు. సినిమాను మాతో పాటు ఆయన బాగా నమ్మాడు. షూటింగ్ టైమ్ లోనే కాదు ఇప్పుడు ప్రమోషన్స్ లో కూడా సపోర్ట్ చేస్తున్నాడు. ఆయన క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. అలాగే హీరోయిన్ షాలినీ కూడా బాగా పర్ ఫార్మ్ చేసింది. "28°C" టెంపరేచర్ లో హీరోయిన్ ఉండాల్సిన హెల్త్ కండీషన్ ఏర్పడుతుంది. ఆ టెంపరేచర్ దాటితే ఆమెకు ప్రాణాపాయం. అలాంటి పరిస్థితిని ఈ జంట ఎలా ఎదుర్కొన్నారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఒకే జానర్ లో ఈ మూవీ సాగదు. డిఫరెంట్ జానర్స్ లో వెళ్తూ ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఆకట్టుకుం టుంది. డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఆద్యంతం ప్రేక్షకుల్ని థ్రిల్ చేసేలా మూవీ రూపొందించాడు.

– ఈ మూవీ చేసే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. మూవీ వైజాగ్ లో ప్రారంభించినప్పుడే నా కాలు ఫ్రాక్చర్ అయ్యింది. ఆ తర్వాత జార్జియాలో షూటింగ్ కు వెళ్లినప్పుడు అక్కడి అధికారులు అనుమతి ఇవ్వక ప్రాబ్లమ్స్ ఫేస్ చేశాం. మేము షూటింగ్ కోసం ఎంతో ఖర్చు పెట్టామని అక్కడి మీడియా ద్వారా తెలుసుకుని జార్జియా ఆఫీసర్స్ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. ఎన్ని సమస్యలు వచ్చినా కంటెంట్ మీద నమ్మకంతో ఇప్పటిదాకా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ప్రేక్షకులు థియేటర్స్ లో మా సినిమాకు మంచి రెస్పాన్స్ ఇస్తారనే ఆశిస్తున్నాం.

– ప్రస్తుతం కొన్ని కథలు విన్నా, అయితే ఏదీ ఇంకా ఫైనలైజ్ చేయలేదు. "28°C" సినిమా రిలీజ్ తర్వాత మా సంస్థ నుంచి కొత్త మూవీని అనౌన్స్ చేస్తాం.


# లవ్ యువర్ ఫాదర్ ఫస్ట్ టికెట్ కొన్న కిషన్ రెడ్డి! ఏప్రిల్ 4 న విడుదల

తాజాగా విడుదలైన "LYF - Love Your Father" మూవీ ట్రైలర్ ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుం టుంది. ఈ ట్రైలర్ సినిమాపై



ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. చూస్తుంటే తండ్రి-కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించినట్లు కనిపిస్తుంది. SP చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఏప్రిల్ 4న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తోనే దృష్టిని ఆకర్షించింది. ప్రేక్షకుల నుంచి భారీ స్పందన రాబట్టిన LYF ట్రైలర్ రాజకీయ నాయకులని కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. తాజాగా LYF సినిమా ట్రైలర్ ని ఫేమస్ పొలిటికల్ లీడర్, BJP నేత అయిన శ్రీ కిషన్ రెడ్డి గారు చూడటం జరిగింది. ఈ ట్రైలర్ ని చూసి ఆయన చాలా ఆశ్చర్యపో యారు. మూవీ టీం మొత్తాన్ని అభినం దించారు. ట్రైలర్ చాలా బాగుందని ముఖ్యంగా అందులోని కాశీ విజువల్స్ తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ట్రైలర్ వీక్షించిన కిషన్ రెడ్డి గారు కచ్చితంగా ఈ సినిమా చరిత్రలో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని కొనియాడారు. LYF ట్రైలర్ కి ఎంతగానో ఆకర్షితులైన కిషన్ రెడ్డి గారు ఈ సినిమా ఫస్ట్ టికెట్ ని కొన్నారు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటూ మూవీ టీం అందరికీ తన బెస్ట్ విశేష్ తెలిపారు.

# "HIT: ది 3rd కేస్' మే 1 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ కు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న 'HIT: ది 3rd కేస్' మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్ లో సిగరెట్ కాలుస్తూ గన్ గురి పెట్టిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ చిత్రంలో నాని ఫెరోషియస్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. రీసెంట్ గా రిలీజైన టీజర్ బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో బజ్‌ను క్రియేట్ చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్ ని ఈ మూవీ రిడిఫైన్ చేసి ఆడియన్స్ కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫర్ గా పని చేస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756